


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 161 | మంగళవారం 22 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 161 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 TUESDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


### ఏపీలో మహిళలకు ఉచిత బస్సుపై కీలక అప్డేట్


## జీరో ఫేర్ టికెట్-సీఎం ఆదేశాలు..

అమరావతి: ఏపీలో మహిళలకు కూటమి సర్కార్ సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్న ప్రభుత్వం.. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను ప్రకటించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులతో ఇవాళ సమీక్ష నిర్వహించి ఈ పథకం అమలుపై కీలక ఆదేశాలు జారీ చేశారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయబోయే ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో భాగంగా మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఇవాళ అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు, ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి, 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో ఉండాలని ఆదేశించారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందన్నారు.పైన చెప్పిన వివరాలన్నీ టికెట్ పై వచ్చేలా కొత్తగా సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని సీఎం అధికారుల్ని దేశించారు. ఇవాళ సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో సీఎం సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్ధికంగా ఎంత భారం పడింది, మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని వారిని కోరారు.మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా చూడాలని కూడా ఆదేశించారు. ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి, ఎటువంటి విధానాలు తీసుకురావాలనే దానిపై కార్యాచరణ



రూపొందించాలన్నారు.%మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు.


## అమరావతి ల్యాండ్ పూలింగ్‌పై కీలక ప్రకటన..!



అమరావతి: అమరావతి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అమరావతిలో నిర్మాణాలు తిరిగి ప్రారంభం అయ్యాయి. అదే సమయంలో రెండో విడత భూ సమీకరణ పైన ప్రభుత్వం తాజా గా కసరత్తు చేసింది. అయితే, గ్రామాల్లో సభలు నిర్వహించిన సమయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కొద్ది రోజుల క్రితం జరిగిన కేబినెట్ భేటీలోనూ ఈ అంశం పై చర్చ జరిగింది. రెండో విడత సమీకరణ పైన తర్జన భర్జన కొనసాగుతున్న వేళ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేసారు. ప్రభుత్వ ఆలోచన పైన స్పష్టత ఇచ్చారు.రాజధాని లో మంత్రి నారాయణ పర్యటించారు. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంత రం చెప్పలేదనివెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ప్రకటించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నీకల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని చెప్పారు మంత్రి నారాయణ. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.75 కంపెనీ లకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామ ని చెప్పారు.ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు.

## సాయిరెడ్డి మరో బిగ్ ట్విస్ట్..!

### కాంగ్రెస్ అధ్యక్షుడికి సంకేతం..!



అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత మాత్రం మనసు మార్చుకున్నారు. వైసీపీకీ, ఎంపీ పదవికీ, రాజకీయాలకూ ఒకేసారి గుడ్ బై చెప్పేసి వ్యవసాయం చేసుకోవాలని నిర్ణయించారు. అయితే ఉన్నట్లుండి ఏపీ మద్యం స్కాంలో సాక్షిగా వెళ్లి విచారణకు సహకరించి వచ్చారు. ఆ తర్వాత వైసీపీ అధినేత జగన్ కు తిరిగి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం జరిగింది.ఇలా ఎప్పటికప్పుడు ట్విస్ట్ లు ఇస్తున్న విజయసాయిరెడ్డి.. ఇవాళ మరో ట్విస్ట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అంతెత్తున లేచే సాయిరెడ్డి.. ఇవాళ మాత్రం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గేకు ఓ ట్వీట్ పెట్టారు. ఇన్నాళ్లూ కాంగ్రెస్ నేతలపై విమర్శలకే పరిమితమైన సాయిరెడ్డి.. ఇవాళ మాత్రం అనూహ్యంగా ఖర్గేకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తూ ట్వీట్ చేశారు. దీంతో సాయిరెడ్డి ట్వీట్ వైరల్ అవుతోంది.దేశంలోని అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ సాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆనందం కలగాలని, దేశానికి నిరంతర సేవ చేయాలని కోరుకుంటున్నానని కూడా అందులో పేర్కొన్నారు. దీంతో సాయిరెడ్డి ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మరోవైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనందున, కార్యకలాపాలు నిర్మాణాత్మకంగా, అంతరాయం లేకుండా కొనసాగాలని ఆశిస్తున్నట్లు మరో ట్వీట్ చేశారు. గందరగోళం, వాయిదాల ద్వారా పట్టాలు తప్పకుండా, చర్చ ద్వారా ప్రభుత్వాన్ని జవాబుదా రీగా ఉంచినప్పుడు ప్రజాస్వామ్యం ఉత్తమంగా పనిచేస్తుందని సాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ కూడా ప్రధాన విపక్షమైన కాంగ్రెస్ పార్టీకి కీలక సూచన చేస్తున్నట్లుగా ఉందన్న చర్చ జరుగుతోంది.ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఆ పార్టీని ఎదిరించి బయటికి వచ్చి సొంత పార్టీ పెట్టుకున్న జగన్ కు ఆయన వద్ద ఆడిటర్ గా ఉన్న సాయిరెడ్డి అన్ని విధాలా అండగా నిలిచారు. అంతే కాదు ఢిల్లీలోనూ వైసీపీ తరఫున లాబీయింగ్ చేస్తూ ఏకంగా ప్రధాని కార్యాలయంలోనే పట్టు సంపాది ంచారు. చివరికి అదే వైసీపీని వీడి ట్విస్ట్ ఇచ్చారు. దీంతో సాయిరెడ్డి చంద్రబాబు కోసమే వైసీపీనీ, మూడున్నరేళ్ల గడువున్న ఎంపీ పదవినీ వదిలేశారంటూ జగన్ విమర్శలు గుప్పించారు.

## మేము జన సమీకరణ చేయలేదు: విడదల రజని



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో మాజీ మంత్రి విడదల రజని ఈరోజు సత్తెనపల్లి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రజని మాట్లాడుతూ... జగన్ పర్యటనకు జన సమీకరణ చేశామని కేసులు పెట్టారని తెలిపారు. తాము జన సమీకరణ చేయలేదని... జగన్ పర్యటకు వస్తున్నారని తెలిసి ప్రజలు వారంతట వారే తరలి వస్తున్నారని చెప్పారు. జనం గుండెల్లో జగన్ ఉన్నారని... ప్రత్యేకంగా జన సేకరణ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్ పర్యటనకు అనేక ఆంక్షలు పెట్టారని రజని అన్నారు. పోలీసుల ద్వారా పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మోసపోయామని జగన్ కు ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఏడాది కాలంగా వైసీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డిపై కూడా తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

# చంద్రబాబు, లోకేష్ కు బుద్ధి చెప్పి తీరుతాం!

అమరావతి: మాజీ మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు నేడు సత్తెనపల్లి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసులో అంబటి రాంబాబును పోలీసులు ప్రశ్నించారు. అలాగే, జగన్ పర్యటన సమయంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు విడదల రజినిని కూడా విచారించారు.సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణ అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాము సమాధానం చెప్పామని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు హాజరుకావడం సిగ్గుగా ఉందని, దేనికైనా సిద్ధపడి రాజకీయాలు చేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ కేబినెట్‌లో మంత్రులుగా పనిచేసినప్పటికీ తాము ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదన్నారు. చంద్రబాబు, లోకేష్ మాత్రం తమపై కక్షపూరితంగా కేసులు పెట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం తమను కావాలని ఇబ్బంది



పెడుతోందని, వైసీపీ నేతలందరిపై కేసులు పెట్టి లోపల వేయాలని ఈ ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. జగన్ పార్టీ పెట్టినప్పటి నుండి ఆయన వెంటే తాము ఉన్నామని పేర్కొని ఎప్పటికీ జగన్ వెంటే ఉంటామన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి కేసులు తమపై లేవని, తమను వేధించేందుకే ఇలా కేసులు పెడుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారని, ఆయనది అక్రమ అరెస్ట్ అన్నారు. రాష్ట్రంలో పరిపాలన ఏ విధంగా సాగుతుందో ప్రజలు ఆలోచించాలని అంబటి రాంబాబు కోరారు. సత్తెనపల్లి శాసనసభ్యుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్ దగ్గర చేతులు కట్టుకొని నిలబడుతున్నారని, ఆ కాంట్రాక్టర్ వివాదాల్లో ఉన్న స్థలాలు కొని వెంచర్లు వేస్తున్నారని అంబటి ఆరోపించారు.లిక్కర్ స్కామ్‌లో చంద్రబాబు, లోకేష్, మంత్రులు, డీఎన్ఆర్ ఉన్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్‌కు బుద్ధి చెప్పి తీరుతామని అంబటి స్పష్టం చేశారు. ఇది మిలటరీ పాలన అని దుయ్యబట్టారు. దుష్టపాలన అంతానికి అందరం కలిసి పనిచేద్దామని అంబటి రాంబాబు పిలుపునిచ్చారు.

## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

### రాహుల్ గాంధీ ధ్వజం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

### నాసిరకం మద్యం..

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష: మంత్రి గొట్టిపాటి



అమరావతి: వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు.'రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన వస్తువులన్నీ మంచి క్వాలిటీతో ఇచ్చాం. రాజకీయ నాయకుల ఫొటోలు వేయకుండా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశాం. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది." అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# దమ్మపేట బస్టాండు సాధన కమిటీ సభ్యుల రిలే నిరాహార దీక్ష విరమణ



**దమ్మపేట(జూలై 21):**
దమ్మపేట మండల కేంద్రం లో గల బస్టాండ్ ముందు గత 22 రోజుల నుండి పెట్రోల్ బంకు వద్దు బస్టాండ్ ముద్దు అనే నినాదంతో రిలే నిరాహార దీక్ష చేస్తున్న దమ్మపేట పట్టణానికి చెందిన దమ్మపేట బస్టాండు సాధన కమిటీ సభ్యులు సున్నం శ్రీనివాసరావు, తంబళ్ళ రవి, ఎస్.కే వలీ, పాశం రవికుమార్ లకు సోమవారం సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బస్టాండ్ అభివృద్ధి పై చెప్పిన ప్రతిపాదనలు ప్రజా ఆమోదయోగ్యంగా ఉండడంతో పాటు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దీక్షకు ముందు ఒకసారి, దీక్షలో ఉండగా మరో మారు బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తిగా బస్సులు రాకపోకలకు అడ్డంగా ఉండడంతో నిరసన తెలియజేస్తున్న గ్రామస్తుల నుండి వివరాలు తెలుసుకొని ఆర్టీసీ అధికారులకు, కాంట్రాక్టర్ కు కూడా వివరించి పెట్రోల్ బంకు నిర్మాణం లో చిన్నపాటి మార్పులు చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ సాధన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి చేయడమే కాకుండా, భవిష్యత్ ప్రణాళికను కూడా వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఉన్న బస్టాండ్ ను తొలగించే ఉద్దేశ్యం తమకు లేదని, కాకపోతే ప్రభు త్వం తీసుకున్నటువంటి పెట్రోల్ బంకు నిర్మాణం కొనసాగిస్తూ, అదేవిధంగా ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రజల యొక్క ఆలోచన, అభిప్రాయం మేరకు బస్టాండ్ ని అలాగే ఉంచి, మరిన్ని బస్సులు రాకపోకలు జరిగే ప్రయత్నం చేస్తాము అన్నారు, అదే విధంగా బస్టాండ్ బాధ్యతలు కూడా పెట్రోలు బంకు ఎవరైతే నిర్వహిస్తారో వాళ్ళకి అప్పచెప్పి, అభివృద్ధి పరిచే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చి ప్రభుత్వం తరపున సహకరిస్తాము అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జారె మేనకోడలు దశదిన కర్మ కార్యక్రమంలో ఉండటంతో ప్రభుత్వాధికారి అయినటువంటి ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మిని స్వయంగా పంపించి బస్టాండ్ అభివృద్ధి పై నమూనా ప్రకారం అభివృద్ధి చేస్తాము అని డి.ఎం రాజ్యలక్ష్మి తెలియజేయడంతో బస్టాండ్ అభివృద్ధి చేస్తారు అనే ఆశాభావంతో దీక్ష విరమిస్తున్నట్లు డిపో మేనేజర్ కి బస్టాండ్ సాధన కమిటీ సభ్యులకు తెలియజేశారు. డి.ఎం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. గత మూడు వారాలు పైగా తమకు సహకరించిన ప్రజలకు, పాత్రికేయులకు, వివిధ పార్టీ నాయకులకు దీక్ష చేసిన సున్నం శ్రీనివాసరావు, తంబళ్ళ రవి, ఎస్కే వలీ, పాశం రవికుమార్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్...

## పదిలక్షల విలువగల సొత్తు స్వాధీనం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 21: బాపట్లలో అంతర్రాష్ట్ర నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. 10 లక్షల విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల డిఎస్పి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ అరెస్టు జరిగింది. బాపట్ల గుంటూరు జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన బెజ్జం జగదీష్ ను పోలీసులు అరెస్టు చేశారు. రూ. 6, 50,000/- విలువ గల బంగారు నగలు. రూ1,20,000/- విలువ గల 10 సెల్ ఫోన్ లు, రూ 1,20,000/- విలువ గల 3 ల్యాప్ టాప్ లు, రూ. 30,000/- విలువ గల ట్యాబ్, 80,000/- విలువ గల శామ్సంగ్, వియు కంపెనీ టీవీలు, రూ 7,000/- విలువగల కలర్ ప్రింటర్, రూ30,000/- విలువగల కంప్యూటర్ కలిపి మొత్తం విలువ రూ.10,37,000/- ల సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పర్చూరు మండలం భుషాయపాలెం,బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూండ్ల గ్రామం, కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంద్రపాడు, కొమ్మూరు, వట్టి చెరుకూరు తో పాటు బాపట్ల జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాల కేసులను సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి వాటిని ఛేదించేందుకు సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, సీసీఎస్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బెజ్జం. జగదీష్ ను పర్చూరు నుండి చిలకలూరిపేట వెళ్ళు రోడ్డులో వై జంక్షన్ వద్ద అరెస్టు చేశారు. బెజ్జం. జగదీష్ నర్సింగ్ పూర్తి చేసి ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవాడు. వ్యసనాలకు అలవాటు పడి వ్యవసాయ పనులు ద్వారా వచ్చిన ఆదాయము తన జల్సాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బులు సంపాదించేందుకు సెల్ ఫోన్ లను దొంగిలించడం ప్రారంభించాడు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. తాళం వేసిన, నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలోని ఇళ్లను రెక్కీ చేసి రాత్రి వేళలో దొంగతనాలకు పాల్పడుతాడు. బాపట్ల జిల్లాలోని పర్చూరు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో, గుంటూరు జిల్లాలోని కాకుమాను, వట్టిచెరుకూరు పోలీసు స్టేషన్ పరిధిలలోదొంగతనాలకు పాల్పడినట్లుడిఎస్పి జగదీష్ నాయక్ తెలిపారు. మొత్తం రూ. 10,37, 000/- విలువ గల బంగారు ఆభరణాలు, టివిలు, సెల్ ఫోన్ లు, ట్యాబ్ లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ముద్దాయి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. వరుస దొంగతనం కేసుల ఛేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లు, ప్రేమయ్య, స్వర్ణ రవిప్రకాష్ బి.రాంబాబు, ఎస్. కోటేశ్వర రెడ్డి, డి.వై. దాసు, కానిస్టేబుల్, కె.చిరంజీవి, ఆర్. వెంకట కృష్ణ, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఏ ఐ వ్యవస్థ పరిధిలోకి దస్త్రాలన్నింటిని తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

## పి4 అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి:వారంలో ఒక లక్ష ఫైల్స్ అప్లోడ్ చేయాలి




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 21: సమస్యల పరిష్కారం కొరకు వచ్చే బాధితులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించండి అంటూ జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన అర్జీదారులు కలెక్టర్ ను వేడుకున్నారు. 191 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని ఆయా శాఖల అధికారులకు పురమాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మిగిలిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ పరిధిలోకి దస్త్రాలన్నింటిని తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న దస్త్రాలు, గతంలో ఉన్న దస్త్రాలన్నింటినీ ఏ ఐ లో ఉంచాలన్నారు. వారంలో ఒక లక్ష ఫైల్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పి4 అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పరిశీలనకు వెళ్లే సమయంలో గ్రామ కమిటీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన బంగారు కుటుంబాలు, మార్గదర్శిలు సరైన వారేనా, నీడ్ బేస్డ్ సర్వే సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని తొలగించాలని ఆదేశించారు. పి4 విధానంలో సవరణ ప్రక్రియకు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సూర్య ఘర్, స్వచ్ఛతాహి కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. రెండు రోజుల ముందుగానే ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపాలన్నారు. ప్రోటోకాల్ అమలు తీరులో సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్ పింఛన్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీకి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లాలో బిజెపినేతలలో నెలకొన్న నూతనోత్సాహం:నూతన కమిటీ వివరాలు వెల్లడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 21: భారతీయ జనతా పార్టీ నమ్మిన ప్రతి ఒక్కరికి పదవులలో న్యాయం చేయడమే భారతీయ జనతా పార్టీ ప్రధాన ధ్యేయం అని బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు బంగారు బాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా కమిటీని సోమవారం జిల్లా అధ్యక్షులు కొండమూది బంగారు బాబు ప్రకటించారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా మంచెళ్ల లక్ష్మీ సుబ్రహ్మణ్యం (అద్దంకి), ఇనగండ్ల వెంకటేశ్వర్లు (పర్చూరు) మేడికొండ భరణి రావు (చీరాల)మామిడి రమేష్ కుమార్ (బాపట్ల) కొలగాని సునీత (రేపల్లె), గుంజి ధనలక్ష్మి (అద్దంకి రూరల్), ప్రధాన కార్యదర్శులుగా పరుచూరి శ్రీనివాసరావు (అద్దంకి) కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు (చీరాల) కొట్రా వెంకట రామకృష్ణ (బాపట్ల),కార్యదర్శులుగా అడపాల లక్ష్మీరాజ్యం (పర్చూరు) ప్రగదా సూర్య కుమారి (చీరాల),అంగడి నాగలక్ష్మి (బాపట్ల), కె.వి శివరామ కోటేశ్వరరావు (రేపల్లె), కోశాధికారిగా బూర్లె రత్తయ్య (బాపట్ల), ఐటీ సెల్ అండ్ ఆఫీస్ ఇంచార్జిగా కే ఫణింద్ర కుమార్ (అద్దంకి) జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా మోర్ల వెంకటకృష్ణ ప్రసాద్(రేపల్లె) లను నియమించడం జరిగిందన్నారు. మొత్తం 16మందితో ఏర్పడిన ఈకమిటీ బాధ్యతలు ఇప్పటి నుండి అమలులోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి జిల్లాలో తోడ్పడిన వివిధ స్థాయి నాయకులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. పదవులు తీసుకున్న సభ్యులందరూ పార్టీ బలోపేతం చేయడం కోసం కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలి అన్నారు. సమస్యలు స్థానికంగా పరిష్కారం కాకపోతే జిల్లా అధికారుల దృష్టికి బాధితులను తీసుకువెళ్లి వారి సమస్య పరిష్కారం అయ్యేవరకు పని చేయాలని నూతన కమిటీ సభ్యులను ఆదేశించారు.

# సంక్షేమ దృక్పథానికి నిదర్శనం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు: వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 21: పేదవారి ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరేంద్ర వర్మ రాజు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.సీయం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. కర్లపాలెం చెందిన బొమ్మిశెట్టి సాయి కృష్ణకి రూ. 4,00,000, బాపట్ల పట్టణం రైలు పేటకు చెందిన కరణం సైలజకు రూ.1,45,000, బాపట్ల పట్టణం డ్రైవర్స్ కాలనీకి చెందిన నక్క పాల్ దినేష్ రెడ్డికి రూ. 1,30,000, బాపట్ల పట్టణం కొట్రా వారి వీధికి చెందిన తోట మురళికి రూ.1,04,178,బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన బొమ్మిశెట్టి తాండవ కృష్ణకు రూ.1,00,000, ఇస్లాం పేటకు చెందిన ఇమ్మడిశెట్టి విష్ణుమూర్తికి రూ.86,085,విద్యానగర్ కి చెందిన ఆవుల రవణమ్మకి రూ.85,290,ఎస్.యన్.పి అగ్రహారానికి చెందిన పువ్వాడ వెంకట చలపతిరావుకి రూ.75,000, శీలంవారి పాలెం కి చెందిన కోడూరి మల్లేశ్వరికి రూ. 71,537, ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన దొప్పలపూడి చెంచు సుబ్బారావుకి రూ. 70,000,ఎస్.యన్.పి అగ్రహారానికి చెందిన రాయుడు నరేష్ కుమార్ కి రూ.68,000, బావపూరి నగర్ కి చెందిన వి. సాయి మణికంఠ కి రూ. 59,739, రైలు పేటకు చెందిన వాకా వెంకటస్వామి కి రూ. 55,000, జమేదార్ పేటకి చెందిన షేక్ సుల్తానాకి రూ.53,752, చిల్లర గొల్లపాలెం కి చెందిన ఆవుల వెంకటేశ్వర్లుకి రూ.53,721, శృంగారపురం కి చెందిన వడ్లమూడి కోటేశ్వరమ్మ కి రూ.50,700, ఇస్లాంపేటకి చెందిన షేక్ అయాన్ కి రూ. 49, 258, ఇస్లాంపేట కి చెందిన షేక్ సబీరా గారికి రూ.48,877,వివేకానంద కాలనీకి చెందిన నీలి కృష్ణ కుమార్ కి రూ. 47,628, చిల్లర గొల్లపాలెం కి చెందిన గవిని పార్వతి కి రూ.45,350, పుట్టా సుబ్బారెడ్డి గారికి రూ.43,000, హయ్యర్ నగర్ కి చెందిన పాముల మౌనిక కి రూ.35,000, 32 వ వార్డు కి చెందిన సలగల రిత్విక్ రోషన్ కు రూ.26,702, 33 వార్డుకు చెందిన భోగిరెడ్డి సుధేషన కి రూ.25,166, భీమవారిపాలెం కి చెందిన తిరుమల శెట్టి చంద్రశేఖర్ కి రూ. 25, 100,జమేధర్ పేటకు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ కి రూ.25,000,ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ కి రూ.10,000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# రైతన్నల సంక్షేమానికి కృషి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## రూరల్ మండలంలో పర్యటించి....పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే
## భారీ వర్షాలు దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి....
## రైతాంగ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి...



గుడివాడ రూరల్ జూలై 21: రైతాంగ సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.గుడివాడ రూరల్ మండలంలోని తట్టివర్రు, రామనపూడి, శిపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం సాయంత్రం పర్యటించారు.... ఈ సందర్భంగా వ్యవసాయ, డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లోని పంట పొలాలు, కెనాల్స్ ను ఆయన పరిశీలించారు. పర్యటనలో భాగంగా స్థానిక రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతన్నల సంక్షేమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. భారీ వర్షాల దృష్ట్యా అధికార యంత్రంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. గ్రామాల్లో రైతులకు ఏ చిన్న సమస్య తలెత్తిన.... స్థానికంగా ఉన్న కూటమినేతలు లేదా, నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు మంచి దిగుబడి సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, భారీ వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్,చేకూరు జగన్మోహన్ రావు, చినబాబు, కైలే కాళిదాస్ ఫణి,రంజిత్, శివయ్య, దుర్గారావు, వెంకటేశ్వరరావు రైతు సంఘాలు నాయకులు, ఆయా గ్రామాల పరిధిలోని రైతులు, రైతాంగ సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామాల పెద్దలు తదితరులు ఎమ్మెల్యే రాము పర్యటనలో పాల్గొన్నారు.

# స్కూలు ఆవరణ జలమయం

కంచికచర్ల జూలై 21 స్థానిక ఎంపీపీ స్కూల్ సత్రం బడి ఆవరణ కొద్దిపాటి వర్షానికి జలమయంగా మారి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షానికి ఆవరణలో నీరు నిలబడి మురుగు తయారవుతుందని మురుగునీరుతో దోమల బెడద పెరిగిపోయి విద్యార్థినీ విద్యార్థులు దోమ కాటుకు గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతు న్నారు. స్కూల్ ఆవరణంలో నీరు నిలబడుతున్న విషయం అధ్యాపకులకు తెలిసినప్పటికీ దానిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. విద్యార్థినీ విద్యార్థుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణ భాగం అభివృద్ధి చేసి విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యాన్ని



కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# హరిహర వీరమల్లు ఘన విజయం సాధించాలని మొక్కలు..

## ఇలాంటి సందేశాత్మక చిత్రాలను ప్రతి ఒక్కరు తప్పక చూడాలి..
## పవన్ కళ్యాణ్ ప్రతి సినిమాలో ఏదో ఒక మంచి సందేశం తప్పక ఉంటుంది: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..



ఈనెల 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా ఆ చిత్రం ఘనవిజయం సాధించాలని తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో.. కపిల్ తీర్థం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత సోమవారం సాయంత్రం కొబ్బరికాయలు కొట్టి జనశ్రేణులు మొక్కులు మొక్కుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి హిస్టారికల్ మూవీలను ప్రతి ఒక్కరు చూడటం, వారి పిల్లలకు చూపించడం ద్వారా మన చరిత్ర తెలుస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెగా అభిమానులు ఈ సినిమాను ఘనవిజయం చేయడం కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారన్నారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి సినిమాలో ఏదో ఒక మంచి సందేశం తప్పక ఉంటుందన్నారు. నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ.. హరిహర వీరమల్లు గత పాత రికార్డులను తుడిచిపెడుతుందని, బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులను నెలకొల్పుతుందన్నారు. మా పవన్ కళ్యాణ్ ను ఈ సినిమాలో కొత్తగా చూస్తారని, ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని, మెగా అభిమానులకు ఓ పండగ వాతావరణంలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో.. జనసేన కార్పొరేటర్లు, జనసేన నేతలు, వీరమహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పొదలకూరు మండలం నరసింహ కండ్రిగ గిరిజన కాలనీ వాసుల సమస్యలు తీరుస్తాం : బొబ్బేపల్లి సురేష్ నాయుడు





**నెల్లూరు – సర్వేపల్లి,**లిసర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు మండలంలో పేద గిరిజన కాలనీ నందు పర్యటిచ్చి పలు గిరిజనుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకన్నారు.పొదలకూరు మండలం ప్రస్తుత జైల్లో ఉన్న మాజీ సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సొంత మండలంలో కనీసం అర్హత కలిగినటువంటి పేద గిరిజనులు కూడా ప్రభుత్వ పథకాలను ఆదుకున్నటువంటి పరిస్థితి లేదు కానీ కోట్ల రూపాయల అవినీతి మాత్రం చేసి దోచుకొని పెద్దపెద్ద భవనాలు కట్టుకొని ఆ భవనాల్లో కూడా లేకుండా చేసిన అవినీతికి శిక్ష అనుభవిస్తూ జైలు జీవితాన్ని గడుపుతున్నారంటే కలియుగంలో ఎవరు చేసిన పాపం వారు అనుభవించాల్సిందే తప్పదనీ ఆయన ఆరోపించారు. కూటమి లో భాగంగా సోమవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా నరసింహ కండ్రిగ గిరిజన కాలనీలో పర్యటించారు. వాళ్ళు అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . వాళ్ళకు మురుగు నీరు పోయే డ్రైనేజీ కాలువ కూడా నీళ్ళు పోక ఆగిపోయి దోమల వల్ల జబ్బులు వస్తున్నాయని వారు విషయాన్ని తనకు చెప్పారన్నారు. త్వరితగతిన ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పి వారికి తెలియజేశారు. ఇదే విధంగా జనసేన పార్టీ కూటమిలో భాగంగా పేదలకి గిరిజనులకి అండగా ఉంటామనివారికి ఆయన తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గమ్మినేని వాణి భవాని నాయుడు , సందూరి శ్రీహరి , సుబ్రహ్మణ్యం ,బిజెపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు



# సొంత స్థలం కాకున్నా బంకును ఎవ్వరు స్థలం ముందైనా పెట్టేస్తాం

## బరి తెగిస్తున్న అక్రమార్కులు కూటమి సానుభూతిపరులు ఐతేనేం మా మాటే శాసనం







**నెల్లూరు – పొదలకూరు,**
డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నెల్లూరు జిల్లా పొదలకూరు బస్ స్టాండ్ కాకుమాని షాపు కు అనుకుని పడమర వైపు జనసేన కి చెందిన వ్యక్తి ఇంటిరోడ్డు కు వెళ్ళే వీధికి పేరిచెట్ల సుధా అనే వ్యక్తి బంకు నీ పెట్టి ఆక్రమణ చేయటం పై మండల సర్వేయర్ ఆర్ అండ్ బి అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పొదలకూరు పట్టణం కు చెందిన పేరిచెట్ల సుధా అనే వ్యక్తి మొదట కాకుమాను వారి షాపింగ్ కట్టే స్థలం ముందుకు తెచ్చి బంకు ను పెట్టారని ఆతరువాత దాని వెనుక ఒకరు ముడుపులు పుచ్చుకుని ఆతరువాత జనసేన కు చెందిన పామూరు కిష్టయ్య 76 సంవత్సరాల వృద్ధుడు వీధి స్థలాన్ని కి సర్వే నంబర్ 191 లో తన స్థలం లో ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంటను రాత్రికి రాత్రి మట్టి తొలి బాక్స్ టైపు ఇనుప బంకు తో తన స్థలాన్నికబ్జా చేశారని పామూరు క్రిష్ణయ్య ఆరోపించారు.దీంతో డి ప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ను ఆ శ్రయించడం తో మంగళగిరి లోని పార్టీ నాయకులు జనసేన ఎం ఎల్ ఏ లు డిప్యూటి సిఎం ద్వారా రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కి,డి ఈ కి, ఏ ఈ లకు మౌకిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆక్రమణ విషయం పై పామూరు క్రిష్ణయ్య కు అండగా పూసల లక్ష్మి మల్లేశ్వర రావు ద్వారా పార్టీ కార్యక్రమం లోని నాయకులు బంకు తొలగింపు వివరాలను తెలుసుకున్నారు.రోడ్లు భవనాల శాఖ అధికారులు రెవిన్యూ సర్వేయర్ బంకు ఆక్రమణ పై లిఖిత పూర్వకంగా నివేదికను తయారు చేశారు. ఈ నివేదిక పంపి ఉన్నతాధికారుల ఆదేశాలు తో బంకు ను పోలీస్ స్టేషన్ కు అప్పగిస్తామని చెప్పారు.రోడ్డు ఆక్రమణలు తొలగిస్తే మళ్ళీ బంకును రోడ్డు పై అడ్డం పెట్టడం పొదలకూరు పట్టణం లో ఆక్రమణల పై అధికారుల కు నివేదిస్తామని చెప్పారు.పొదలకూరు మండలం తహశీల్దార్ ఎంత త్వరగా బంకు ను తీయిస్తే ఆక్రమణ లు లేకుండా అక్రమార్కులు ఆగడాలకు అడ్డు కట్ట వేసిన వారు అవుతారని పలువురు పొదలకూరు ప్రముఖులు బాధితుడు పామూరు క్రిష్ణయ్య తరపున కోరుతున్నారు.

# మకర తోరణం బహుకరణ



**నెల్లూరు – పొదలకూరు,**
నెల్లూరు జిల్లా,పొదలకూరు పట్టణంలోని పురాతనమైన శ్రీవినాయక మరియు కామాక్షి తాయి రామలింగేశ్వర స్వామి వారికి పట్టణానికి చెందిన యనమల మధు సూధన్ రావు శ్రీమతి జ్యోతి ల కుమారుడు వెంకట శివకుమార్ శ్రీమతి ప్రజ్ఞ ల కుమారుడు యనమల వెంకట పార్జన్య నామకరణ మహోత్సవం సందర్భంగా 3లక్షల18వేల 100 రూపాయల విలువైన వెండి మకర తోరణాన్ని ఆలయ అధికారులు ప్రసాద్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ కె సుధాకర్ సమక్షంలో స్వామివారికిసమర్పించారు.ఈ సందర్భంగా భక్తులు సంగం రోడ్డు లోని తమ ఇంటి నుంచి మంగళ మేళాలు వాయుధ్యాలు తో దేవస్థానం వరకుగ్రామోత్సవంగాచేరుకున్నారు.అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి,అధికారి సుధాకర్ వివరాలను మీడియాకు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్వేపల్లి ఇన్ ఛార్జ్ బొబ్బెపల్లి సురేష్ నాయుడు, ఏ ఎం సి డైరెక్టర్ గుమ్మనేని వాణి భవాని నాయుడు,బలిజ సేన నాయకులు నాగిశెట్టి మురళీ,కత్తెర మల్లి ఖర్జున,పసుపులేటి ప్రసాద్ ,తదితర బలిజ సేన నాయకులు గ్రామ ప్రజలు,బంధువులు,పాల్గొన్నారు.



# హోంగార్డు వద్ద గంజాయి ప్యాకెట్లు.. షాకైన పోలీసులు..



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలో ఒక హెూంగార్డు గంజాయితో పట్టుబడటం సంచలనంగా మారింది. జిల్లా కోర్టులో పనిచేస్తున్న కొమ్ముల రాజు అనే హెూంగార్డు వద్ద 800 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, దీని విలువ రూ.80,000 ఉంటుందని అంచనా. ఈ ఘటన పోలీసు శాఖలో కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, గంజాయి మూలాలు, సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. ఈ సంఘటన పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది.సంగారెడ్డి జిల్లాలో ఓ హెూంగార్డు నుంచే గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లా కోర్టులో ఓ ఉన్నతాధికారి వద్ద విధుల్లో ఉన్న కొమ్ముల రాజు అనే హెూంగార్డు, శనివారం రాత్రి కంది ప్రాంతంలో గంజాయి ప్యాకెట్లతో బైక్ వద్ద నిలబడి ఉండగా.. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన శాంతిభద్రతల పరిరక్షణలో ఉండాల్సిన వారిలోనూ కొందరు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే విషయాన్ని స్పష్టం చేసింది.పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకొని.. కొమ్ముల రాజు నుంచి 800 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.80,000 ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. సాధారణంగా అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన హెూంగార్డు ఇలా గంజాయి వ్యాపారంలో పట్టుబడటం పోలీసు శాఖలో కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**భానుకి వచ్చిన మెజారిటీ ఎంత.. రోజా మెజారిటీ ఎంత**

ప్రాథమిక విచారణలో కొమ్ముల రాజు ఈ గంజాయిని ఎక్కడి నుంచి తెచ్చాడు. ఎవరికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు..? ఈ అక్రమ రవాణాలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సంఘటిత నేరాల ముఠాలతో అతనికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది. ఈ తరహా ఘటనలు పోలీసు వ్యవస్థ పారదర్శకత, జవాబుదారీతనంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఇలాంటి ఘటనలు సాధారణ ప్రజల్లో పోలీసులపై ఉన్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తాయి.

**మాదకద్రవ్యాల నివారణలో సవాళ్లు..**

సంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసిన ఈ ఘటన, తెలంగాణ రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఎంతవరకు విస్తరించిందో మరోసారి చాటి చెప్పింది. విద్యాసంస్థల పరిసరాల్లో, యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వ్యాపారం జరుగుతున్న అనేక కేసులు గతంలోనూ నమోదయ్యాయి. ప్రభుత్వం గంజాయి సాగు.. రవాణాను అరికట్టడానికి ఆపరేషన్ పరివర్తన్ వంటి కార్యక్రమాలను చేపట్టినప్పటికీ, ఇలాంటి సంఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.ప్రభుత్వం.. పోలీసు శాఖ ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని.. హెూంగార్డు రాజు వెనుక ఉన్న ముఠాలను గుర్తించి కఠినంగా శిక్షించాలి. అంతేకాకుండా.. పోలీసు, హెూంగార్డు సిబ్బందిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెట్టి, నిరంతర తనిఖీలు, పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. యువతను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించడానికి అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ వ్యసనానికి గురైన వారికి పునరావాస కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉంది.

# బంపర్ ఆఫర్.. రూ.35 లకే చీర.. క్యూ కట్టిన మహిళలు.. ఎక్కడంటే..



చీరల పట్ల మహిళలకు అపారమైన అభిమానం ఉంటుంది. దుకాణాలకు వెళ్లినప్పుడు గంటల తరబడి చీరలను పరిశీలిస్తారు. రంగులు, అంచులు, నాణ్యత చూసి నచ్చినదాన్ని ఎంచుకుంటారు. కొన్నిసార్లు దుకాణం యజమానులను సైతం ఇబ్బంది పెట్టేలా బేరం ఆడతారు. అలాంటిది, బేరం లేకుండానే అతి తక్కువ ధరలకు చీరలు లభిస్తున్నాయంటే మహిళలు ఎందుకు ఊరుకుంటారు? అలాంటి సంఘటన ఒకటి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగింది. ఆదివారం 'ఆషాఢం సేల్' పేరుతో కేవలం రూ.35లకే చీర అందిస్తామని ఒక షాపింగ్ మాల్ ప్రకటించింది. ఈ విషయం తెలియగానే మహిళలు వందల సంఖ్యలో షాపు తెరవకముందే గేటు ముందు బారులు తీరారు.మనిషి కోరికలు విచిత్రంగా ఉంటాయి. కొనుగోలు చేయడానికి డబ్బులు ఉన్నప్పటికీ.. ఉచితంగా ఏదైనా వస్తువు లభిస్తుందంటే లేదా ఆఫర్లలో వస్తుంటే వాటి పట్ల అపరిమిత ఆసక్తి చూపుతారు. అవసరం లేకున్నా తీసుకోవడానికి ఆరాటపడతారు. ఇది మానవ సహజ స్వభావం. వ్యాపారులు ఈ మనస్తత్వాన్నే తమ వ్యాపారానికి అస్త్రంగా వాడుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోనూ.. ఇతర ప్రాంతాల్లోనూ ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయి.తాజాగా.. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజల ఆసక్తికి అద్దం పట్టే సంఘటన జరిగింది. అక్కడి కాసం షాపింగ్ మాల్‌లో కేవలం రూ.35కే చీర ఆఫర్ ప్రకటించడంతో స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఉదయం షాపింగ్ మాల్ తెరవకముందే వందలాది మంది మహిళలు బారులు తీరారు. ఇంట్లో పనులను కూడా పక్కనపెట్టి మరీ, షాపింగ్ మాల్ దగ్గర క్యూలైన్‌లో నిలబడ్డారు. షాపు తెరవకముందే ఇంతమంది మహిళలు గుమిగూడటం చూసి ఆ మార్గంలో వెళ్లేవారు ఆశ్చర్యపోయారు. గతంలో హైదరాబాద్‌లో కూడా కిరాణా షాపుల ప్రారంభోత్సవాల్లో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేయగా, వాటి కోసం జనం ఎగబడటం గమనార్హం. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతుంటాయి.వ్యాపారులు ఆఫర్లను ప్రకటించడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా.. ఇది వినియోగదారులను ఆకర్షించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. తక్కువ ధరకు వస్తువులు లభిస్తున్నాయనే ఆలోచన ప్రజలను షాపులకు రప్పిస్తుంది. దీనివల్ల.. అమ్మకాలు పెరుగుతాయి. ఆఫర్ల ద్వారా ఎక్కువమంది వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేస్తారు, తద్వారా మొత్తం అమ్మకాలు పెరుగుతాయి. అంతే కాకుండా.. ఆఫర్లు కొత్త వినియోగదారులను షాపులోకి రప్పిస్తాయి. వారు భవిష్యత్తులో కూడా ఆ షాపులో కొనుగోళ్లు చేయడానికి అలవాటు పడవచ్చు.తక్కువ అమ్ముడైన వస్తువులు లేదా పాత స్టాక్‌ను క్లియర్ చేయడానికి ఆఫర్లు సహాయపడతాయి. ఆఫర్లు, డిస్కౌంట్లు తరచుగా ఇచ్చే షాపులు వినియోగదారుల దృష్టిలో "తక్కువ ధరలకు మంచి వస్తువులు" అందించేవిగా గుర్తింపు పొందుతాయి. మార్కెట్‌లో ఉన్న పోటీని తట్టుకోవడానికి, తమ వినియోగదారులను నిలుపుకోవడానికి ఆఫర్లు అవసరంగా వారు భావిస్తారు. ఈ విధంగా ఆఫర్లు వ్యాపారులకు అమ్మకాలను పెంచడానికి, కస్టమర్ బేస్‌ను విస్తరించడానికి, బ్రాండ్‌ను బలోపేతం చేయడానికి ఒక కీలకమైన సాధనంగా పనిచేస్తాయి.


# హైదరాబాద్‌లో మరో భారీ బస్ టెర్మినల్..

## అత్యాధునిక సౌకర్యాలతో, మంత్రి కీలక ప్రకటన



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ తగ్గించడానికి, జిల్లాలు, ఇతర రాష్ట్రాల బస్సుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఆరాంఘర్ వద్ద కొత్త అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. దీనికోసం %చీ౦% 44 పక్కన 7.22 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఈ టెర్మినల్ నిర్మాణంపై కీలక అప్డేట్ ఇచ్చారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ బస్ టెర్మినల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది దక్షిణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుండి వచ్చే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందన్నారు. భూసేకరణ పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి, ముఖ్యంగా జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే బస్సుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఆరాంఘర్ వద్ద కొత్త అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ , జూబ్లీ బస్ స్టేషన్ ప్రధాన బస్ టెర్మినల్స్‌గా ఉన్నాయి. అయితే, నగర విస్తరణ, జనాభా పెరుగుదలతో ఈ టెర్మినల్స్‌పై భారం పెరుగుతోంది. ఇక్కడి రోడ్లపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. అలాగే నగరం లోపలికి జిల్లా బస్సులు రాకుండా అడ్డుకోవడానికి ఆరాంఘర్ వద్ద కొత్త టెర్మినల్‌ను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది.జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఆరాంఘర్ ఎక్స్ రోడ్ వద్ద 7.22 ఎకరాల స్థలాన్ని ఈ బస్ టెర్మినల్ కోసం గుర్తించారు. ఈ స్థలంలో ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భవనాలు ఉన్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించడానికి %ూా=ుజ% అంగీకరించింది. ఈ భూమిని అధికారికంగా బస్ టెర్మినల్ కోసం కేటాయించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 జనవరిలో రెవెన్యూ శాఖకు లేఖ రాశారు. ఈ కొత్త టెర్మినల్ నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, ముఖ్యంగా శంషాబాద్ విమానాశ్రయం వైపు వెళ్లే ప్రయాణికులకు, ఐటీ ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త బస్ టెర్మినల్ ఏర్పాటుపై తాజాగా మంత్రి పొన్నం కీలక ప్రకటన చేశారు. అత్యాధునిక సౌకర్యాలతో కొత్త బస్ టెర్మినల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.'ఆనాటి అవసరాల కోసం ఎంజీబస్ స్టేషన్ నిర్మించారు. ఉత్తర తెలంగాణ ప్రజల సౌకర్యార్థం జేబీఎస్ నిర్మించారు. ప్రస్తుతం బస్ స్టేషన్ అవసరం ఏర్పడింది. అందుకే దక్షిణ తెలంగాణ ప్రజలకు ఈజీ అయ్యేందుకు అరాంఘర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేస్తున్నాం. అక్కడ కాకుంటే మరో ప్రత్యామ్నాయ ప్రాంతం చూస్తాం. అత్యాధునిక సౌకర్యాలతో బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం. నగరం వేగంగా విస్తరణ అవుతోంది. ఫ్యూచర్ సిటీ ప్రాంతంలోనూ బస్ స్టేషన్లకు స్థలం ఇవ్వాలని ప్రతిపాదన పెట్టాం. మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సుల సంఖ్య పెరుగుతోంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం. మహిళా సంఘాల సహకారంతో ఈ బస్సులు కొనుగోలు చేస్తున్నాం. కొత్త ఉద్యోగాలు ఇస్తున్నాం. మోడ్రన్ లుక్ విత్ మోడ్రన్ ఫెసిలిటీస్‌తో కొత్త బస్ స్టాండ్ ఏర్పాటు చేస్తాం. నల్గొండ, మహబూబ్‌నగర్, ఏపీ, కర్ణాటక ప్రాంతాలకు ఈజీగా చేరుకునే విధంగా నగరంలో కొత్త బస్టాండ్ ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం భూసేకరణ పనులు సాగుతున్నాయి.' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# రంగారెడ్డి మట్టిలో ఔషధ రహస్యం.. క్యాన్సర్ విరుగుడు బ్యాక్టీరియా గుర్తింపు..!




హైదరాబాద్: ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధికి విరుగుడు రంగారెడ్డి జిల్లా నేలలో లభించింది. జిల్లాలోని వ్యవసాయ పొలాల నుంచి సేకరించిన నేల బ్యాక్టీరియాలో యాంటీమైక్రోబియల్, క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగిన కొత్త జాతులను శాస్త్రవేత్తలు గుర్తించారు. అలగప్ప విశ్వవిద్యాలయ పరిశోధకుడు సంజీవ్ కుమార్ సింగ్ బృందం 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్'తో సహా నాలుగు బ్యాక్టీరియా జాతులను గుర్తించింది. ఈ జాతులు ఫ్యూసెమైసిన్ వంటి సమ్మేళనాలను ఉత్పత్తి చేసి, యాంటీ-ట్యూమర్ లక్షణాలు కలిగి ఉన్నాయని తేలింది. భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్సలో ఇది కీలక పాత్ర పోషించవచ్చని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను పట్టిపీడిస్తున్న పెను భూతం క్యాన్సర్. వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడి ప్రతీ ఏటా లక్షల మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ మరణాల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. దురదృష్టవశాత్తు మన దేశంలో కూడా క్యాన్సర్ మరణాల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. జీవనశైలిలో మార్పులు, పర్యావరణ కాలుష్యం, సరైన అవగాహన లేకపోవడం, ఆలస్యంగా వ్యాధి నిర్ధారణ వంటి అనేక కారణాల వల్ల ఈ సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది.అయితే ప్రపంచాన్ని పీడుస్తున్న క్యాన్సర్‌కు చెక్ పెట్టే అద్భుత ఔషధ గుణాలు రంగారెడ్డి జిల్లా నేలలో బయటపడ్డాయి. జిల్లాలోని వ్యవసాయ పొలాల నుంచి సేకరించిన నేల బ్యాక్టీరియాలో కొత్త జాతులను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా యాంటీమైక్రోబియల్ (సూక్ష్మజీవులను నిరోధించే) క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగిన జీవక్రియాశీల సహజ సమ్మేళనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని వెల్లడించారు.తమిళనాడు అలగప్ప విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ సింగ్, అతని సహచరులు ఈ పరిశోధనను నిర్వహించారు. ఈ అధ్యయనంలో క్లెబ్సియెల్లా న్యుమోనియే, క్లెబ్సియెల్లా క్వాసిన్యుమోనియే, స్ట్రెప్టోమైసెస్ మినుటిస్క్లరోటికస్, స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్ అనే నాలుగు బ్యాక్టీరియా జాతులను వేరు చేశారు. ఈ జాతుల జన్యుక్రమాలను జన్ బ్యాంక్‌లో పరీక్షలు నిర్వహించారు. వీటిలో 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్' జాతి అత్యధిక యాంటిజనటిక్ యాక్టివిటీని కలిగి ఉంది.రంగారెడ్డి జిల్లాలోని రైజోస్ఫియర్ నేల నుంచి బ్యాక్టీరియా జాతులను సేకరించి, బయోకెమికల్, మాలిక్యులర్, ఫైలోజెనెటిక్ విశ్లేషణల ద్వారా వీటిని గుర్తించారు. అధునాతన కంప్యూటేషనల్ మోడళ్లను ఉపయోగించి ప్రయోగశాలలో ఆప్టిమైజేషన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్' అనే బ్యాక్టీరియా జాతికి ఫ్యూసెమైసిన్ అనే సమ్మేళనాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యంతో పాటు.. యాంటీ బాక్టీరియల్, యాంటీ-ట్యూమర్ లక్షణాలు ఉన్నాయి. ఈ బ్యాక్టీరియా జాతులు బయోటెక్నాలాజికల్ ప్రక్రియల ద్వారా సహజ చికిత్సా సమ్మేళనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో క్యాన్సర్ వంటి వ్యాధులకు కొత్త చికిత్సా పద్ధతులను కనుగొనడంలో ఈ బ్యాక్టీరియా కీలక పాత్ర పోషించగలదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# ఏపీలో ఉపాధి హామీ కూలీలకు కొత్త కండిషన్.. ఇలా చేయకపోతే డబ్బులు ఇవ్వరు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకంలో అవకతవకలను అరికట్టేందుకు కేంద్రం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. కూలీలు పనిచేసే చోట ఉదయం, సాయంత్రం రెండుసార్లు ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఈ విధానం ద్వారా నిజమైన కూలీలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ కొత్త విధానం ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.. కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి జరుగుతున్న మోసాలను అరికట్టడానికి కేంద్రం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో కూడా ఈ నిబంధనను అమలు చేస్తున్నారు. కూలీలు పనికి రాకున్నా హాజరు వేయడం, పనులు చేయకున్నా రికార్డుల్లో నమోదు చేయడం వంటి అక్రమాలను అడ్డుకట్ట వేయడానికి ఈ నిర్ణయం తీసుకుంది. పని చేసే చోట కూలీల ఫోటోలను రెండుసార్లు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఈ విధానం గత సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. క్షేత్రస్థాయిలో అవకత వకలను నివారించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రం జారీ చేసిన ఆదేశాలను పక్కాగా అమలు చేసేలా ఏపీడీలకు, ఏపీవోలకు, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు.ఇకపై ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రావాలంటే పనిచేసే చోట కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో కార్మికుల ఫొటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫొటో ఉదయం 9గంటలకు తీసి అప్ లోడ్ చేయాలి.. ఆ తర్వాతి ఫొటో సాయంత్రం 4గంటలకు తర్వాత తీయాల్సి ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫొటోలను పంచాయతీ సెక్రెటరీలు నిరంతరం పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలు సరిగ్గా తీశారు, ఎన్ని తియ్యలేదని అనేవి చెక్ చేయాలి. అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా స్టోర్ చేయాలని కేంద్రం తెలిపింది. దీని కోసం 1టీబీ హార్డ్‌డిస్క్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.'ఒకవేళ ఉపాధి హామీకి సంబంధం లేని ఫోటోలను అప్‌లోడ్ చేశారా? పని జరుగుతున్న ప్రాంతంలో లైవ్ ఫొటో కాకుండా వేరే ఫొటోను తీశారా? ఫొటోలో కనిపించే వ్యక్తులు, అటెండెన్స్‌లో ఉన్న వారి సంఖ్య సరిగా ఉందా లేదా? అనే విషయాలను పరిశీలించాలి. ఉదయం, మధ్యాహ్నం తీసిన ఫొటోల్లో ఒకే వ్యక్తులు ఉన్నారా లేదా ఎవరైనా మారారా అని చూడాలి. పనులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలి' అని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఈ కొత్త విధానం ద్వారా అవకతవకలను అరికట్టవచ్చని.. నిజమైన కూలీలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం మీద ఉపాధి హామీ పనులకు సంబంధించి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా.. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# గుప్త నిధుల కోసం వేటగాళ్ళ తవ్వకాలు..

## శిథిలావస్థలో 500 ఏళ్లనాటి శివాలయం.. జీవం పోసేందుకు గ్రామస్తుల పోరాటం..



అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లా గొరవన హళ్లి గ్రామంలో పురాతన శివాలయం ఉంది. జయమంగళి నది తీరంలో ఉన్న ఈ ఆలయం అలనాటి వైభవానికి గుర్తు. దీనిని విజయనగర రాజులు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. దీనికి ముఖ్య కారణం ప్రభుత్వం ఆలయం అభివృద్ధి వైపు దృష్టి పెట్టకపోవడం ఒకటి అయితే.. మరొకటి గుప్త నిధుల కొడం వేటగాళ్ళు తవ్వకాలు. కను శిథిలావస్థకు చేరుకుంటున్న ఈ గుడిని కాపాడాలని ఆలయాన్ని తిరిగి పునఃనిర్మించాలని ఆ ఊరి ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆలయం బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న హిందూపూర్ కు పది కిలోమీటర్ల లోపే ఉంటుంది. జయమంగళి నది తీరంలో 16వ శతాబ్దం లో విజయనగర రాజులు ఈ శివాలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది. అంటే ఈ శివాలయం నిర్మాణం%ో% హిందూపూర్ లో ఉన్న లేపాక్షి ఆలయం నిర్మాణం దాదాపు ఒకేసారి జరినట్లు చెబుతున్నారు. విజయనగర రాజుల పాలన సమయంలో ఈ నదీ తీరంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించే వారని ఆలయ ప్రాంగణం లోని శాసనాల ద్వారా తెలుస్తుంది. ఈ ఆలయంలో శివలింగం చాగంటి గారు చెప్పినట్లు బ్రహ్మ సూత్రంతో ఉంటుందని.. అందుకనే ఈ శివలింగం చాలా అరుదైనది.. ప్రత్యేకమైనదని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాదు ఈ పురాతన శివాలయం విజయనగర రాజుల కాలం నాటి వాస్తు శిల్పకళా సంపదకి నిదర్శనం. నేటికీ ఈ ఆలయంలోని శిల్ప సౌందర్యం, ప్రాంగణం, ప్రాకారాలు, ఉయ్యాల మంటపం వీక్షకులను కట్టిపడేస్తాయి. ఈ శివాలయం పక్కన లక్కమ్మ అనే అమ్మవారి ఆలయం కూడా ఉంది. కాలక్రమంలో రాజులు పోయారు.. రాజరికాలు పోయాయి.. దీంతో ఈ ఆలయంపై శ్రద్ధ కూడా తగ్గింది. ఓ వైపు జయమంగళి నదీ ప్రవాహం వల్ల ఆలయం కొంత మేర దెబ్బతింది. మరోవైపు గుప్త నిధుల కోసం వేట గాళ్ళ తవ్వకాలు జరుపుకున్తుండడంతో మరింత శిథిలావస్థకు చేరుకుందని చెబుతున్నారు. కొంత మంది దుండగులు నిధుల మీద దురాశతో ఏకంగా శివలింగాన్నే తవ్వే ప్రయత్నం చేశారు. అప్పుడు గ్రామస్తులే శివలింగాన్ని మళ్ళీ ప్రతిష్టించి నిత్యం పూజలు చేస్తున్నారు గ్రామస్తులు ఈ ఆలయానికి మళ్ళీ జీవం పోయాలని భావిస్తున్నారు. అందుకనే వైశాఖ మాసంలో ఏకాదశ మహా రుద్రాభిషేక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ కు గుడిని పునరుద్దరించాలంటూ విజ్ఞప్తి చేసారు. అంతేకాదు ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చుల్లో కొంత మొత్తం తాము భరిస్తామని కూడా చెప్పారు. మరోవైపు ఈ విషయాన్నీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లారు కూడా. ఏది ఏమైనా శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని అంటారు. మరి ఆ శివయ్య తమ కోరికని ఎప్పుడు తీరుస్తాడో అని గ్రామస్తులు అధికారుల వైపు ఆశగా చూస్తున్నారు.

# మూఢనమ్మకంతో ఏడాదిన్నర మనవడిపై పగ పెంచుకున్న నాయనమ్మ..



అమరావతి : తల్లిదండ్రి ఇద్దరూ కూలీ పనిచేసుకుంటారు. గుంటూరులోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటారు. వీరికి ఏడాదిన్నర వయస్సున్న కొడుకు ఉన్నాడు. వీరిద్దరూ పనికివెళ్లిన సమయంలో నాయనమ్మే బాలుడి ఆలనా పాలనా చూస్తుంటుంది. అయితే కొద్దీ రోజుల క్రితం బాలుడి తండ్రి ఇంటికి వచ్చేసరికి చిన్నారి చేయి పూర్తిగా కాలిపోయి ఉంది. దీంతో ఏం జరిగిందని తల్లిని అడిగ్గా వాటర్ హీటర్ల పట్టుకోవడంతోనే చేయి కాలిందని నాయనమ్మ చెప్పింది. దీంతో బాలుడిని తీసుకొని తండ్రి హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ వైద్యులు చికిత్స అందించారు. అయితే చేయి పూర్తిగా కాలిపోవడంతో అంతవరకూ తొలగించాలని వైద్యులు చెప్పారు. దీంతో తండ్రి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అంతేకాకుండా వాటర్ హీటర్ పట్టుకున్నట్లు లేదని ఎవరో కాల్చినట్లు ఉందని ఆ తండ్రికి డాక్టర్లు చెప్పారు. వైద్యులు చెప్పిన మాటలతో తండ్రి ఆశ్చర్యపోయాడు. ఏంజరిగిందో అర్థంకాకా ఇంటి వెళ్లి తల్లిని నిలదీశాడు. అప్పుడు ఆమె అసలు విషయం బయటపెట్టింది. బాలుడి పుట్టిన కొద్ది కాలానికే పెద నాన్న చనిపోయాడు. పెదనాన్న చనిపోవడానికి బాలుడి జాతకమే కారణమని ఎవరో ఆమెకు చెప్పారు. వారి చెప్పుడు మాటలను నాయనమ్మ పూర్తిగా తలకెక్కించుకుంది. అప్పటి నుండి బాలుడిపై కోపం పెంచుకుంది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని సమయం చూసి పొయ్యి మంటలపై బాలుడి చేయి ఉంచింది. దీంతో మంటల్లో బాలుడి చేయి కాలింది. అయితే ఈ విషయాన్ని దాచి పెట్టిన నాయనమ్మ వాటర్ హీటర్ పట్టుకోవడంతోనే బాలుడి చేయి కాలిపోయిందని అబద్ధం ఆడింది. కాగా హీటర్ పట్టుకోవడం వల్ల ప్రమాదం జరగలేదని, ఎవరో కాల్చినట్టు ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటికి వచ్చిన కొడుకు తల్లిని నిలదీయడంతో అసలు విషయాన్ని చెప్పింది. అయితే ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఈ కుటుంబం జాగ్రత్త పడింది. విషయం బటయకు తెలిసి పోలీస్ కేసు నమోదైతే తల్లి అరెస్ట్ అవుతుందన్న భయంతో ఆమె కుమారుడు ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం బాలుడికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# విశాఖలో చోరీ.. మలక్ పేటలో హత్య..! తీగ లాడితే కదిలిన నేర చరిత్ర..

విశాఖపట్నం,: విశాఖపట్నం షీలా నగర్‌లో ఈనెల 12 అర్ధరాత్రిభారీ చోరీ జరిగిన సంగతి తెలిసిందే. వెంకటేశ్వర కాలనీలోని ఎల్ఐసీ ఉద్యోగి శ్రీనివాస్ ఇంట్లోకి చొరబడిన దొంగలు.. కోటి విలువైన కిలో వరకు బంగారం, 3 కిలోల వెండి, రూ.20 లక్షల నగదు, ఏడు వాచీలు, పెళ్లి పట్టు చీరలు ఎత్తుకెళ్లారు. చోరీ సమయంలో ఆ ఫ్లోర్ లోనే ఉన్న మిగతా మూడు ఫ్లాట్ల తలుపులకు బయట నుంచి గడియ పెట్టేసారు దొంగలు. శ్రీనివాస్ కుమార్తెకు అక్టోబర్లో వివాహం ఉన్నందున ఆభరణాల తయారీకి బంగారం, వెండి లాకర్ నుంచి తెచ్చి ఇంట్లో పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఫ్లాట్ డోర్లు కిటికీలకు పాలిషింగ్ చేయిస్తున్నారు. వాసన వస్తోందని.. అపార్ట్మెంట్ కింద ఫ్లోర్లో తెలిసన వాళ్లింట్లో నిద్రించడానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకొన్న దొంగలు అపార్ట్‌మెంట్‌లోకి చొరబడి.. చేతివాటం చూపించారు. ఎదురుగా ఉన్న ఫ్లాట్‌లకూ బయట నుంచి గడియ వేసి చోరీకి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారురు. సీసీ ఫుటేజీని పరిశీలించారు. ముగ్గురు దొంగల ముఠా ఈ పని చేసినట్టుగా ప్రాథమికంగా గుర్తించారు. చోరీ అనంతరం నిందితులు షీలా నగర్ నుంచి దువ్వాడ ఆ తర్వాత అనకాపల్లి వైపు వెళ్లినట్టు ప్రాథమికంగా గుర్తించారు. జులై 15న మలక్ పేటలో సీపీఐ నేత చందు నాయక్ హత్య జరిగింది. వాకింగ్‌కు వెళ్లిన చందు యాదవ్‌పై కాల్పులు జరిపి హత మార్చారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులు క్లూస్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా జులై 18న నెల్లూరు జిల్లా కావలిలో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాంబాబును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు ఉన్నట్లు గుర్తించారు. జులై 19న రాజేశ్, ప్రశాంత్, ఏడుకొండలును జనగామ వద్ద అదుపులోకి తీసుకున్నారు.

# రికార్డ్ బ్రేక్.. కేజిన్నర పులస వేలంలో ఎంత పలికిందో తెలిస్తే నోరెళ్లబెడతారు



అమరావతి :మరో జాలరికి లక్ తగిలింది. అతని వలలో అచ్చమైన పులస పడింది. యానాం ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు మల్లాడి ప్రసాద్ మాత్రం ఏటా ఒకసారి లక్కీగా మారిపోతున్నాడు! ఈసారి కూడా ఆయన వలలో పడిన చేప వేలంలో భారీ రేటు పలికింది. శనివారం యానాం రాజీవ్ బీచ్ వద్ద నిర్వహించిన చేపల వేలంలో.. కేజీన్నర బరువున్న పులస చేప ఏకంగా రూ.22 వేలకు అమ్ముడైంది. పొన్నమండ రత్నం అనే మహిళ ఈ చేపను వేలంలో కొనుగోలు చేశారు. గతేడాది కూడా ఇదే మల్లాడి ప్రసాద్ వలలో పులస చేప పడింది. అప్పుడు అది రూ.23 వేలకు అమ్ముడైంది. ప్రసాద్ అంటే గంగమ్మకు కాస్త ఎక్కువే అంటున్నారు స్థానిక జాలర్లు. పులస చేపలు సాధారణంగా బంగాళాఖాతం నుంచి గోదావరిలోకి నీటి ప్రవాహానికి ఎదురీదుతూ వస్తాయి. ఇవి జూలై నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో మాత్రమే దొరుకుతాయి. వీటికి విపరీతమైన రుచి ఉండటంతో మార్కెట్‌లో వాటికి ఓ రేంజ్ డిమాండ్ ఉంటుంది. పులసలో ఓమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అధిక పోషక విలువ ఉండటంతో ఆరోగ్యపరంగా కూడా ఇది విలువైన చేపగా గుర్తింపు పొందింది. పులస చేపలు సంతానోత్పత్తి కోసం సముద్రం నుంచి నదిలోకి ప్రయాణించే సమయంలో మరింత రుచిగా మారతాయి. వీటిలో గుడ్లు ఎక్కువగా ఉన్నపుడు ఇవి మరింత రుచికరంగా ఉండి, ధర కూడా పెరుగుతుంది. ఈ సంవత్సరం గౌతమి గోదావరిలో పడిన మొదటి పులస చేపను కూడా పొన్నమండ రత్నమే కొనుగోలు చేశారు. దాన్ని రూ.15,000కు వేలంలో దక్కించుకున్నారు. వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం పెరగడం వల్ల పులసల రాక మొదలయ్యింది. దీనితో మత్స్యకారుల్లో సంబరాల వాతావరణం నెలకొంది. ఒక్క పులస దొరికితే చాలు.. వారానికి సరిపడా ఆదాయం వస్తుందని.. గంగమ్మ తమను కూడా కరుణించాలని మిగిలిన జాలర్లు కోరుకుంటున్నారు. కొందరైతే పులస దొరికితే తమకే ఇవ్వాలని మత్స్యకారులకు అడ్వాన్సులు ఇవ్వడం గమనార్హం.

# తిరుమల భక్తులకు గుడ్‌న్యూస్..క్యుఆర్ కోడ్‌తో అసలు విషయం చెప్పేయొచ్చు




అమరావతి :తిరుమలలో శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ మరో ప్రయత్నం చేస్తోంది. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సేవలను మెరుగుపరుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీతో ముందుకు సాగుతోంది. తిరుమలలో శ్రీవారి భక్తులకు అందించే సేవలను టీటీడీ విస్తృతం చేస్తోంది. ఇప్పటికే అందిస్తున్న సేవలను మెరుగుపర్చడానికి కృషిచేస్తోంది. శ్రీ వేంకటేశ్వరుడి సన్నిధిలో భక్తుల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. ఏడుకొండలవాడి దర్శనం కోసం వచ్చే భక్తుల నుంచి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న టీటీడీ ఫీడ్ బ్యాక్ సిస్టంను అమలు చేస్తోంది. ఈ మేరకు ఫీడ్ బ్యాక్ మేనేజ్మెంట్ సిస్టంను అందుబాటు లోకి తీసుకొచ్చింది. భక్తుల ఫీడ్ బ్యాక్ తెలుసుకునేందుకు ప్రత్యక్షంగా పరోక్ష పద్ధతులన ఉపయోగిస్తోంది టీటీడీ. ఇప్పుడందిస్తున్న సేవలకు అదనంగా ఎలాంటి సేవలు ఆశిస్తున్నారో తెలుసుకుంటోంది. ఇందుకు ఐవీఆర్ఎస్, వాట్సాప్ ద్వారా ఈ-సర్వే, శ్రీవారి సేవకుల ద్వారా మాన్యువల్ సర్వే లను ప్రారంభించి భక్తుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటోంది టీటీడీ. ఎలక్ట్రానిక్ సర్వే విధాన%శీ% ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం తెలుసుకుంటోంది. అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, లగేజ్ కౌంటర్ల పై ఇలా మొత్తం 16 అంశాలపై ప్రశ్నావళిని రూపొందించి ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోంది. ఏఐ అసిస్టెన్స్ బాట్‌ను సైతం అందుబాటులోకి తెచ్చే యోచనలో ఉంది. వాట్సాప్ ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే చాలు అభిప్రాయం తెలిపే అవకాశం కల్పించింది. భక్తులు ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు వాట్సాప్ నెం 9399399399ని ముందుకు తెచ్చింది. ఈ నెంబర్‌పై టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. భక్తులు తమ పేరు, విభాగం ఎంపిక చేసి అభిప్రాయం చెప్పే అవకాశం ఉంటుంది. అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు ఇలా పలు అంశాలను సెలెక్ట్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా అవకాశం కల్పించింది. మరోవైపు శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ కూడా టీటీడీ చేపట్టింది. సేవకులు నేరుగా భక్తులను కలిసి సేవలందుతున్న తీరు, మెరుగుకోసం చేపట్టాల్సిన చర్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. త్వరలోనే టీటీడీ మొబైల్ యాప్, టీటీడీ బుకింగ్ పోర్టల్ నుంచి కూడా భక్తుల విలువైన సలహాలు సూచనలు తీసుకొనడానికి అప్లికేషన్ రూపొందించనుంది. ఈ విధానాల ద్వారా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసి సేవలను మెరుగు పరిచేందుకు తోడ్పడాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# ఆ 12 మంది నిర్దోషులే.. ముంబై పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ : ముంబై పేలుళ్ల ఘటనలో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అభియోగాలను నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ వైఫల్యం చెందారని వ్యాఖ్యానించింది. 2006 జులై 11న ముంబై సబర్బన్ రైళ్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో189మంది మృతి చెందగా 800 మందికి పైగా గాయాలయ్యాయి. 2015 అక్టోబరులో 12 మంది నిందితులను దోషులుగా తేల్చిన ప్రత్యేక కోర్టు.. ఐదుగురికి మరణశిక్ష, మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పునిచ్చింది. ప్రస్తుతం నిర్దోషులుగా విడుదలవుతున్న వారిలో మరణశిక్షపడ్డ దోషులు కూడా ఉన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం జరిగిన ముంబయి రైలు పేలుళ్ల ఘటన నాడు దేశంలో సంచలనం రేపాయి. 2006 జులై 11న ముంబయి పశ్చిమ రైల్వేలైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో వరుసగా బాంబులు పేలాయి. ఆ మారణ హోమం యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై సుదీర్ఘ దర్యాప్తు అనంతరం 2015 అక్టోబరులో ప్రత్యేక కోర్టు.. 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. వీరిలో బాంబు అమర్చారన్న అభియోగాలపై ఐదుగురికి మరణశిక్ష, మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. దోషుల్లో కమల్ అన్సారీ అనే వ్యక్తి 2021లో కొవిడ్ కారణంగా నాగ్‌పుర్ జైల్లో చనిపోయాడు. ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై దోషులు హైకోర్టు గడప తొక్కారు. వాటిని సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం కూడా పిటిషన్ దాఖలు చేసింది. 2015 నుంచి ఈ అంశం ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. దీనిపై అనేక అభ్యర్థనల తర్వాత 2024 జులైలో రోజువారీ విచారణ నిమిత్తం ప్రత్యేక బెంచ్‌ను హైకోర్టు ఏర్పాటుచేసింది. అప్పటినుంచి విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సోమవారం సంచలన తీర్పును వెల్లడించింది. నిందితులను దోషులుగా ప్రకటించడంలో ట్రయల్ కోర్టు లోపభూయిష్టంగా వ్యవహరించిందని, నిందితులపై అభియోగాలను రుజువు చేయడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని ఉన్నత న్యాయ స్థానం అభిప్రాయపడింది.

# భారీ దోపిడీ.. గోడకు రంధ్రం వేసి 18 కిలోల బంగారం చోరి.. మామూలు స్కెచ్ కాదుగా..



హైదరాబాద్: తెలంగాణలోని సూర్యాపేటలో భారీ దోపిడి జరిగింది. ఏకంగా ఓ జువెలరీ షాప్ కు కన్నం వేశారు. మాస్టర్ ప్లాన్ వేసి.. మొత్తం జువెలరీని దోచుకున్నారు. పక్కా ప్రణాళికతో జ్యువెలరీ షోరూం వెనుక భాగం గోడకు రంధ్రాలు చేసి షట్టర్ ను ధ్వంసం చేశారు. గ్యాస్ కట్టర్లతో తిజోరీ ధ్వంసం చేసి దోపిడీ చేశారు. ఒకటి కాదు రెండు కాదు 18 కేజీల బంగారాన్ని దొంగలు దోపిడీ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలి అత్యంత రద్దీగా ఉండే ఎంజీ రోడ్డులోని సాయి సంతోషి జ్యూవెల్లర్స్ షాపులో దొంగలు బీభత్సం సృష్టించారు. కోట్లాది రూపాయల విలువైన బంగారాన్ని దోపిడీ చేశారు. సుమారు 17 కోట్ల రూపాయల విలువైన 18 కేజీల బంగారం దోచుకెళ్ళారు దొంగలు. పక్కా ప్లాన్ తో ఆధునిక పద్ధతిలో చోరీ చేశారు. రాత్రి సమయంలో షాపు వెనుక భాగంలో ఉన్న గోడకు రంధ్రం చేసి, షట్టర్‌ను గ్యాస్ కట్టర్ సహాయంతో మనిషి పట్టేంత కట్ చేసి దోపిడి దొంగలు లోపలికి వెళ్లారు. తిజోరి ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌కు రంధ్రం చేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. లోపల ఉన్న భారీ ఐరన్ తిజోరీని సైతం గ్యాస్ కట్టర్ తో తెరిచి వెండి జోలికి వెళ్ళకుండా కేవలం బంగారం మాత్రమే చోరీ చేశారు. చోరీ చేయడానికి ముందు దొంగలు సీసీటీవీ కెమెరాలను డిస్‌కనెక్ట్ చేశారు. ఉదయం షాపు తెరిచిన యజమాని తెడ్ల కిషోర్ దొంగతనం జరిగిందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ లతో ఆధారాలు సేకరిస్తున్నారు. సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ బంగారం షాపుకు చేరుకుని వివరాలు ఆరా తీస్తున్నారు. దోపిడీ ఘటన అంతరాష్ట్ర ముఠా పనా లేక ఇంటి దొంగలేవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. అర్థరాత్రి చోరీ జరిగినట్లు భావిస్తున్న పోలీసులు, సీసీ కెమెరాలను పరిశీలించి ఆధారాల కోసం వెతుకుతున్నారు. జ్యువెలరీ షోరూంలోని ఫుటేజీని, సమీపంలో అమర్చిన సీసీ కెమెరాలను స్కాన్ చేయడమే కాకుండా, సమీపంలోని వ్యక్తులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు జ్యువెలరీ షోరూమ్ సిబ్బందిని కూడా విచారించారు.. త్వరలో మరిన్ని ఆధారాలు దొరుకుతాయని పోలీసులు పేర్కొన్నారు. శనివారం షాపు మూసేశామని, ఆదివారం సెలవు కావడంతో సోమవారం ఉదయం షాపు తెరిచి చూడగా షాపు మొత్తం దుమ్ము, స్ట్రాంగ్ రూం గోడకు రంధ్రం పడి ఉందని షాప్ యజమాని కిషోర్ తెలిపారు. లోపలికి వెళ్లి చూడగా దొంగలు ఉన్నదంతా దోచుకెళ్లారనీ పేర్కొన్నారు. దాదాపు రూ.17 కోట్ల విలువైన ఆభరణాల చోరీకి పాల్పడ్డారని కిషోర్ తెలిపారు. సీసీటీవీ సహా అన్నీ ధ్వంసమయ్యాయని చెప్పారు. ఈ దోపిడితో సూర్యాపేటలోని బంగారం వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా ఇలానే దోపిడి జరిగిందని బంగారం వ్యాపారులు చెబుతున్నారు. బంగారం షాప్ యజమాని ఫిర్యాదు మేరకు దొంగతనం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. దోపిడీ విషయం పట్టణంలో సంచలనంగా మారి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధాన కూడలిలో ఉన్న షాపులో చోరీ జరగడం చర్చనీయాంశంగా మారింది.

# Rethinking What It Means to Be Truly Clean

It is time we understand and redefine cleanliness. Is a glittering street in a fuel-hungry city cleaner than a dusty road in a carbon-neutral village? Can a society be clean if it runs on fossil fuels and emits heavily? These questions challenge us to look beyond the surface When we talk about cleanliness, what usually comes to our minds are spotless homes and litter-free streets. We feel good when the floors shine and the dustbins are empty. But have we ever asked ourselves what cleanliness really means? Is it just about what's visible to the eye, or is there something far more harmful than dust or litter? Most of us equate cleanliness with what's visible: what we can see, touch, or smell. In doing so, we may be ignoring a far more crucial aspect.It is often asked why people from South Asia become more conscious about cleanliness when they are abroad. The answer isn't really about nationality; it has to do with human nature, our tendency to modify our actions in response to external stimuli rather than from an internal understanding.When someone's conduct is based on outer factors, it reveals that the change is not arising from an inner understanding but an external pressure. A person living in India may litter carelessly. When living overseas, the same person may suddenly become very strict about following rules, not because they have grown genuinely responsible, but because they are afraid of penalties, being watched, or being judged by others. This type of behaviour is unconscious and reactive. As soon as the external pressures go away, the old habits return.It is clear that the problem is not merely cultural or location-based. The real issue lies deeper in the human mind.

### Cleanliness through an economic lens

We must also view cleanliness through an economic lens. It is unrealistic to expect people to put appearance first when they are fighting for basic necessities like food, shelter, or safety. When survival is at stake, environmental cleanliness isn't crucial.We rarely see wealthy nations that are visibly unclean or poor nations that look spotless from the outside. This is just an illustration of how economic conditions change priorities.When survival is the top priority, cleanliness becomes a thing of luxury. Only when families achieve economic stability do issues like waste management and community health become real priorities. Economic stability lets people look beyond basic needs and care for communal well-being.Even in India, well-off communities often manage to keep their surroundings as clean as those in developed countries. This proves that the issue is more situational than cultural. What leads to development and cleanliness in one country may not apply to another. A variety of elements, including geography, history, leadership, and external influence, combine to generate material prosperity. Economic wealth makes it easier to focus on keeping the environment clean; poverty makes it difficult to focus on anything beyond day-to-day survival.Reducing the question of cleanliness to race or nationality is unfair. It overlooks the deeper, structural factors.

### The covert violence of progress

In today's world, cleanliness is often reduced to appearance. But what happens when appearance hides harm? A modern, high-tech slaughterhouse might look clean, with shiny floors, polished tools, and no blood in sight. But the violence and cruelty inside that slaughterhouse cannot be denied. On the other hand, imagine a small Indian rural hospital. Despite cracked tiles and peeling walls, it fulfils its purpose of healing and care.In this context, cleanliness isn't just about appearance; it's also about the impact that an action has on others.Now picture an electric SUV: shiny, quiet, and labelled eco-friendly. But if it's charging off electricity generated by coal and consuming resources just to carry one person comfortably, is it really any better than what it replaced? In contrast, an old diesel train puffing black smoke, yet transporting 1,000 people efficiently, has a much smaller impact per person. Cleanliness isn't about shine and glitter, but about how our decisions affect society, nature, and the mind. We must weigh the psychological, social, and environmental costs of our actions.

### The hidden footprint of modern progress

When societies obsess over a shiny, surface-level version of cleanliness — polished skyscrapers, manicured lawns, sparkling cars — while ignoring massive carbon footprints, water waste, and resource exploitation, they create a much deeper kind of filth. Imagine someone taking four showers a day in a desert country where water is scarce or a lush garden kept alive by thousands of gallons of precious water.All this, while millions of people still lack access to clean drinking water. This superficial version of cleanliness comes at a huge cost. It is essentially violence, not just against nature, but against people, and eventually oneself. And it comes from overconsumption and putting appearance before real sustainability.The World Resources Institute says that if every country consumed like the US, we would need the equivalent of five Earths to sustain that level of consumption. Just because something looks spotless doesn't make it clean. Cleanliness, in a real sense, means living in a way that is truly sensitive to oneself and the planet.

# Arrest Warrants Against Taliban Leaders

In a landmark move for global gender justice, systemic persecution of Afghan women under Taliban rule is now formally recognised as a crime against humanity In a recent measure aimed at achieving the ends of international criminal justice, the International Criminal Court (ICC) has issued arrest warrants against two senior leaders of the Taliban — Haibatullah Akhundzada, Supreme Leader of the Taliban, and Abdul Hakim Haqqani, Chief Justice of the Taliban — for crimes against humanity, including gender-based persecution. This move is being seen not just as a significant step towards accountability for the regime's brutal actions since its return to power in August 2021, but also as a powerful affirmation of gender justice on the global stage against the crime of gender persecution.The issuance of warrants has drawn the attention of the world community towards crimes against girls and women ever since the Taliban came to power in Afghanistan in August 2021 that have continued up till the beginning of 2025. The ICC's public statement stated that "there are reasonable grounds to believe that Mr Haibatullah Akhundzada and Mr Abdul Hakim Haqqani have committed the crime against humanity of persecution, under Article 7(1)(h) of the Rome Statute, on gender grounds, against girls, women and other persons non-conforming with the Taliban's policy on gender, gender identity or expression; and on political grounds against persons perceived as allies of girls and women". As per Article 7(1) of the Rome Statute, "crime against humanity" means any of the acts listed in the same article — such as murder, torture, and persecution — when committed as part of a widespread or systematic attack directed against any civilian population, with knowledge of the attack. Clause (h) of Article 7(1) includes, in crimes against humanity, persecution against any identifiable group or collectivity on political, racial, national, ethnic, cultural, religious, gender, or other grounds that are universally recognised as impermissible under international law.Further, persecution is defined in Article 7(2)(g) as "the intentional and severe deprivation of fundamental rights contrary to international law by reason of the identity of the group or collectivity", when such persecution has been committed in connection with another act as mentioned under different clauses of Article 7(1). Regarding the criminal liability for such acts, the Rome Statute provides that a person shall be criminally responsible and liable for punishment for a crime within the jurisdiction of the Court if that person: (a) Commits such a crime, whether as an individual, jointly with another, or through another person, regardless of whether that other person is criminally responsible; (b) Orders, solicits, or induces the commission of such a crime which in fact occurs or is attempted; (c) For the purpose of facilitating the commission of such a crime, aids, abets or otherwise assists in its commission or its attempted commission, including providing the means for its commission; (d) In any other way contributes to the commission or attempted commission of such a crime by a group of persons acting with a common purpose.The statement issued by the ICC stated that "the Taliban severely deprived, through decrees and edicts, girls and women of the rights to education, privacy and family life and the freedoms of movement, expression, thought, conscience and religion", and targeted others because of their expressions of sexuality and/or gender identity. The statement also refers to the persecution, on political grounds, of "allies of girls or women".The ICC's action is perhaps the first such development in which provisions against gender-based persecution under the Rome Statute have been invoked in the case of systemic oppression of women and girls in a non-conflict situation. The charges against the Afghan leaders are serious in nature and include imprisonment, enforced disappearance, torture, and persecution — committed as part of a widespread and systematic attack on the female population of Afghanistan. It is alleged that since coming to power, the Taliban has denied even basic human rights to Afghan women and girls.The Taliban has imposed restrictions on girls from acquiring education at secondary and higher levels, prohibited them from taking jobs, banned their entry into public spaces such as parks and gyms, and created conditions virtually amounting to gender apartheid — all as part of a state policy to vanish women from public life. The ICC's arrest warrants are a clear acknowledgement that violence against women in Afghanistan is criminal in nature rather than being just cultural or political.Gender justice requires that crimes that victimise individuals based on their gender identity be recognised, prosecuted, and punished. It is evident that Afghan women have been facing structural violence for long, which, ironically, received almost apathy and ignorance from the international community. However, the recent issuance of arrest warrants indicates that the international



legal order treats gender-based persecution as a core concern and not merely a secondary issue, and reaffirms the right to dignity, equality, and justice of Afghan girls and women. Though the ICC's warrants carry substantial legal importance and send a strong message across, they also face certain practical challenges. As Afghanistan is not a State Party to the Rome Statute (though the charge covers crimes committed during the period when Afghanistan was a member), the enforcement of the arrest warrants will be dependent on international pressure, diplomatic isolation, and Afghanistan's internal political equations. Although the purpose of warrants will be truly served when the accused either surrender or are arrested, the decision sends a strong message to other regimes and non-state actors that systemic, state-sponsored gender-based oppression will not be tolerated. It sets a precedent that could be used in other contexts — including violent suppression of women protestors in civilian situations or gender-based crimes in conflict zones. It also highlights the growing recognition of gender-based crimes in international criminal jurisprudence.From the acknowledgement of rape as a weapon of war to the prosecution of forced marriage and sexual slavery in armed conflict, gender is no longer an overlooked dimension in assessing atrocities. The ICC's arrest warrants against Taliban leaders are a milestone in the global pursuit of gender justice. They represent a refusal to normalise the erasure and subjugation of women and girls and a bold assertion that gender-based crimes are crimes against humanity. While justice may be delayed, it is no longer denied and the voices of Afghan women are finally echoing in the halls of international law.

# INDIA Bloc To Corner Centre On Pahalgam Attack, SIR, Kashmir Issue

Political tensions are expected to soar as monsoon session in Parliament kicks off on July 21. The opposition's INDIA bloc is gearing up to launch a multi-pronged attack on the government, armed with a list of pressing issues.During an online meeting on Saturday, leaders from 24 opposition parties devised a joint strategy to confront the government over at least eight significant issues. These include alleged foreign policy failures, atrocities in Gaza, and rising crimes against SCs, STs, women, and minorities. The bloc aims to highlight these concerns during the session.CPI general secretary D Raja told PTI that the INDIA bloc will press for the restoration of full statehood to Jammu and Kashmir. Other topics include 'One Nation, One Poll' and delimitation. The opposition plans to corner the government on these matters during the monsoon session.The Pahalgam terror attack is another key issue for the opposition. Congress MP Pramod Tiwari emphasized its significance, stating it affects 140 crore people and relates to national honour. He criticised the lack of action against terrorists involved in the attack since April 22, highlighting an intelligence failure confession.The INDIA bloc has expressed concern over Bihar's electoral roll revision exercise. Opposition parties allege it is being used to disenfranchise marginalised communities. Tiwari described this as a threat to voting rights under an "undeclared Emergency," comparing it to past currency demonetisation efforts.The government has shown willingness to discuss Operation Sindoor in Parliament. However, sources from PTI suggest Prime Minister Narendra Modi may not address these issues directly. Defence Minister Rajnath Singh is expected to provide a detailed statement on Operation Sindoor during the session.Parliamentary Affairs Minister Kiren Rijiju has assured that the government would respond appropriately during discussions on US President Donald Trump's remarks about mediating an India-Pakistan ceasefire. The INDIA bloc also demands Modi's response on Trump's claims and Bihar's Special Intensive Revision (SIR) of electoral rolls.The opposition remains determined to hold the government accountable for various issues during this parliamentary session. Their strategy involves raising critical topics such as national security, electoral integrity, and regional autonomy while seeking direct responses from key government figures.

# NDA ally Upendra Kushwaha Says Bihar CM Nitish Kumar Should Resign, Here's Why




With only a few months left to much-anticipated Bihar Assembly Elections 2025, Rashtriya Lok Morcha president and NDA ally Upendra Kushwaha has suggested that Bihar Chief Minister Nitish Kumar consider stepping back from his responsibilities as the head of the Janata Dal (United), allowing him to fully concentrate on governance ahead of the crucial state elections.Taking to X (formerly Twitter), Kushwaha extended warm birthday wishes to Nitish Kumar's son, Nishant Kumar, while simultaneously expressing a view shared by some within the party. "It may be time for Nitish ji to delegate party responsibilities so that his rich administrative experience can be focused on the development of Bihar," Kushwaha stated.Kushwaha's suggestion was made in the spirit of ensuring JD(U)'s long-term organisational strength. He remarked that numerous party workers and leaders believe that a timely transfer of responsibilities within the party would help energise its grassroots and prevent any internal drift."The time has come for a well-thought-out decision that secures JD(U)'s future. Delay could lead to challenges that are best addressed proactively," Kushwaha noted, reiterating his continued respect for Nitish Kumar's leadership and legacy.Though Kushwaha parted ways with JD(U) in 2023 after previously merging his Rashtriya Lok Samata Party into it, he continues to position himself as a constructive voice within the NDA fold.Responding to the remarks, JD(U) chief spokesperson Neeraj Kumar welcomed Kushwaha's suggestions as those of a well-wisher. "Kushwaha ji has served in important roles under Nitish ji's leadership. His thoughts reflect concern for the party's continued success," he said. Kumar also emphasised that any decision on leadership transition would be taken thoughtfully and in the best interest of the party and state.The spokesperson added that JD(U), under Nitish Kumar's guidance, remains committed to inclusive governance and alliance cohesion.Meanwhile, opposition leaders seized on the development to repeat earlier claims. RJD's Mrityunjay Tiwari remarked that Kushwaha's views validate their concerns over Nitish Kumar's active role in government. He also echoed past statements encouraging Nishant Kumar to formally enter politics.However, political observers note that the opposition's commentary appears aimed more at creating political noise than offering substantive insight into internal NDA dynamics.As Bihar moves closer to elections, leaders across the spectrum are realigning strategies. Within the NDA, such discussions are being seen as part of healthy dialogue aimed at strengthening governance and party functioning.Upendra Kushwaha's remarks, delivered with politeness and strategic foresight, may open the door to internal introspection.

# Former CM YS Jagan Come To Roja's Support!



Former Andhra Pradesh chief minister YS Jagan came to the rescue of his party's ex MLA Roja after TDP MLA Gali Bhanu made a wild comment against her. Jagan shared an elaborate note in support of Raja and he had a strong retort to the TDP MLA in this context.The shocking verbal abuse hurled by TDP MLA Gali Bhanu Prakash against Roja is yet another example of the deeply rotten culture within the TDP. Roja, my sister, a two-time MLA and former minister, was subjected to filthy, degrading, and offensive language simply for doing her duty as an opposition leader and questioning those in power.This is not an isolated incident. It reflects a dangerous and recurring pattern within TDP, a party that systematically targets women to suppress dissent. Chandrababu has built his politics on character assassination. He rose to power by attacking a woman. Ever since, personal attacks and misogyny have become the TDP's political trademark. Time and again, their leaders stoop to vulgar abuse and sexist intimidation to silence courageous women who speak out.The earlir comment from the TDP MLA was that Roja is the kind of person who has the reputation of doing anything for the sake of money, and she even did some antisocial activities for even ?2000 back in the day.

# Death Rattle: US H1B Visa On Merit Basis?




The United States authorities have been amplifying the regulation policies when it comes to issuance of new visas and temporary residency permits. They could be changing up further with a new merit based policy for H1B visa henceforth.The U.S. government may soon change how H-1B work visas are given. Currently, visas are selected through a random lottery. But a new proposal suggests choosing applicants based on their salaries instead. This means people who are offered higher-paying jobs could be given priority.The Department of Homeland Security (DHS) has sent this proposal to the White House for review. The idea was first introduced during Donald Trump's presidency under the "Buy American, Hire American" policy. It was later canceled by the Biden administration in 2021. Now, it may return in a revised form.Experts believe this new system could improve the program by selecting more skilled workers. Some studies say it might increase the program's success by 88%. However, there are concerns that small companies, entry-level workers, or new graduates might be left behind because they usually offer lower salaries.If approved, this rule could affect H-1B visa selections starting in 2026 or 2027. The current visa cap for 2026 has already been met, so changes won't apply immediately. While this system may benefit senior or specialized professionals, many fear it may be unfair to others. The final rule will depend on public feedback and legal reviews.


# How Chandrababu treats Lokesh in house and office?



It is already known that the Official registered Residence of Andhra Pradesh chief minister, Chandrababu Naidu is at the famous private building in Undavalli, Amaravati. However, his son Lokesh has made a very interesting revelation about the working and personal life balance between the two of them.Lokesh revealed that it happens to be that their office and also House happens to be in the same building on different floors, and this brings an interesting proposition between the two of them.Lokesh revealed that the upper section is where the home is set up while the lower section is used for chief minister's office. He revealed that the personal matters do not enter the office as there will be no discussion related to family or personal matters, and at the same time, any political affairs do not come up at the home.Lokesh further added that he refers to Chandrababu as the boss and CM Sir while in the lower section. And in the upper section of the building, where the family stays, Lokesh fondly refers to his father as Nanna. This is an interesting revelation from the young minister, who is himself a strong member in the Andhra Pradesh cabinet now.It is good to see Chandrababu, maintain professional and personal relationship barrier while at the official level.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఇంగ్లాండ్ పై స్పిన్నాస్త్రం- టీమిండియాలో స్టార్ బౌలర్?



ఇంగ్లాండ్ తో జరుగుతున్న అండర్సన్- టెండుల్కర్ టెస్ట్ సిరీస్ లో భారత్ వెనుకంజలో ఉంది. గెలవాల్సిన మూడో మ్యాచ్ ఘోరంగా ఓడిపోయింది. చేతులకు అందిన మ్యాచ్ ను నోటి దాకా తీసుకెళ్లడంలో విఫలమైంది. 22 పరుగుల తేడాతో మట్టికరిచింది. అయిదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో 2-1 తేడాతో వెనుకపడింది.ఈ పరిస్థితుల మధ్య నాలుగో టెస్ట్ ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది భారత్. ఈ మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆరంభం కానుంది. మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం దీనికి వేదిక. ఇందులో గెలిచి.. సిరీస్ ను సమం చేయాలనే పట్టుదలతో ఉంది టీమిండియా. దీనికోసం నెట్స్ లో చెమటోడుస్తోంది.ఇంకో రెండురోజుల్లో మ్యాచ్ ఆరంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఒక్కొక్కరు బౌలర్ గాయాల బారిన పడుతున్నారు. సిరీస్ నుంచి తప్పుకొంటోన్నారు. దీని ప్రభావం జట్టు కూర్పు, బ్యాటింగ్ లైనప్ పై తీవ్రంగా పడుతోంది. తుదిజట్టు ఎంపిక కష్టతరమౌతోంది.ఇప్పటికే అర్ష్‌దీప్ సింగ్ గాయంతో బాధపడుతున్నాడు. గురువారం నాడు ప్రాక్టీస్ సెషన్‌లో సాయి సుదర్శన్ కొట్టిన బంతిని ఆపే ప్రయత్నంలో అతను గాయపడ్డాడు. ఎడమ చేతికి గాయమైంది. దీనికి కుట్లు కూడా పడ్డాయి. ఫలితంగా- అతని స్థానంలో అన్షుల్ కంబోజ్‌ను జట్టులోకి తీసుకున్నారు.అంతే కాకుండా లార్డ్స్ టెస్టులో గాయపడిన మరో ఫాస్ట్ బౌలర్ ఆకాష్ దీప్ కూడా నాలుగో టెస్ట్ మ్యాచ్ కు అందుబాటులో ఉండట్లేదు. బ్యాక్ ఇంజ్యూరీతో అతను బాధపడుతున్నాడు. తుదిజట్టులో చోటు దక్కకపోవచ్చు. ఇద్దరు ప్రధాన బౌలర్లు ఆడకపోవడం టీమిండియాకు విఘాతంలా మారింది.ఆకాష్ దీప్ స్థానంలో అన్షుల్ అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నాయి. గత నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన ఇండియా ఎ జట్టులో అన్షుల్ సభ్యుడు. ఆ రెండు మ్యాచ్‌లలో అయిదు వికెట్లు సైతం పడగొట్టాడు. ఇంగ్లాండ్ పిచ్ లపై అతనికి మంచి అవగాహన ఉంది. దీంతో అతన్ని జట్టులోకి తీసుకుంది బీసీసీఐ.ఇప్పుడు తాజాగా మరో షాక్ తగిలింది టీమిండియాకు. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మోకాలి గాయం కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి నిష్క్రమించనున్నాడు. ఆదివారం జిమ్‌లో శిక్షణ పొందుతుండగా అతనికి గాయమైంది. మోకాలి లిగమెంట్ దెబ్బతిన్నట్లు స్కానింగ్‌లో తేలింది.ఈ పరిణామాల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ కోసం స్టార్ స్పిన్నర్ కుల్ దీప్ యాదవ్ బరిలోకి దిగనున్నాడు. మాంచెస్టర్ మ్యాచ్ అతన్ని ఆడించడం దాదాపుగా ఖాయమైనట్టే. టీమిండియా తుదిజట్టులో అతనికి చోటు దక్కడం లాంఛనప్రాయమేనని తెలుస్తోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా తడాఖా చూపించనున్నాడు.ఇప్పటివరకు జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్ లకూ అందుబాటులో లేడీ చైనామన్ బౌలర్. అతనికి ఆ అవకాశం రాలేదు. జస్ ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ వంటి బౌలర్లు, ఆల్ రౌండర్లు ఉండటంతో జట్టు సమతూకంలో కనిపించింది.ఇప్పుడా పరిస్థితి లేదు. ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులో లేరు. ఆకాష్ దీప్ స్థానంలో అన్షుల్ కాంబోజ్ రీప్లేస్ అయ్యాడు. ఇక నితీష్ కుమార్ రెడ్డి స్థానాన్ని కుల్ దీప్ యాదవ్ భర్తీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సిరీస్ లో ఇప్పటివరకు ఇంగ్లాండ్ బ్యాటర్లు కుల్ దీప్ బౌలింగ్ ను ఎదుర్కొనకపోవడం ప్లస్ పాయింట్.

# నితీష్ కుమార్ రెడ్డికి పట్టిన దరిద్రం


ఇంగ్లాండ్ తో జరుగుతున్న అండర్సన్- టెండుల్కర్ టెస్ట్ సిరీస్ లో భారత్ వెనుకంజలో ఉంది. గెలవాల్సిన మూడో మ్యాచ్ ఘోరంగా ఓడిపోయింది. చేతులకు అందిన మ్యాచ్ ను నోటి దాకా తీసుకెళ్లడంలో విఫలమైంది. 22 పరుగుల తేడాతో మట్టికరిచింది. అయిదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో 2-1 తేడాతో వెనుకపడింది.ఈ పరిస్థితుల మధ్య నాలుగో టెస్ట్ ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది భారత్. ఈ మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆరంభం కానుంది. మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం దీనికి వేదిక. ఇందులో గెలిచి.. సిరీస్ ను సమం చేయాలనే పట్టుదలతో ఉంది టీమిండియా. దీనికోసం నెట్స్ లో చెమటోడుస్తోంది.ఇంకో రెండురోజుల్లో మ్యాచ్ ఆరంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఒక్కొక్కరు బౌలర్ గాయాల బారిన పడుతున్నారు. సిరీస్ నుంచి తప్పుకొంటోన్నారు. దీని ప్రభావం జట్టు కూర్పు, బ్యాటింగ్ లైనప్ పై తీవ్రంగా పడుతోంది. తుదిజట్టు ఎంపిక కష్టతరమౌతోంది.ఇప్పటికే అర్ష్‌దీప్ సింగ్ గాయంతో బాధపడుతున్నాడు. గురువారం నాడు ప్రాక్టీస్ సెషన్‌లో సాయి సుదర్శన్ కొట్టిన బంతిని ఆపే ప్రయత్నంలో అతను గాయపడ్డాడు. ఎడమ చేతికి గాయమైంది. దీనికి కుట్లు కూడా పడ్డాయి. ఫలితంగా- అతని స్థానంలో అన్షుల్ కంబోజ్‌ను జట్టులోకి తీసుకున్నారు.అంతే కాకుండా లార్డ్స్ టెస్టులో గాయపడిన మరో ఫాస్ట్ బౌలర్ ఆకాష్ దీప్ కూడా నాలుగో టెస్ట్ మ్యాచ్ కు అందుబాటులో ఉండట్లేదు. బ్యాక్ ఇంజ్యూరీతో అతను బాధపడుతున్నాడు.

# రష్మిక మరో బిగ్ స్టెప్.. ఎప్పుడు రివీల్ చేస్తుందో..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది.మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది.ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. “నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను” అంటూ చెప్పుకొచ్చింది.“మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానిని ఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను. దానిని మీతో పంచుకోవడానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను” అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది.అందులో రష్మిక “నేను ఇప్పుడు చాలా ముఖ్యమైన షూట్ కు వెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను” అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు.కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్.. సొంత ఫ్యాషన్ బ్రాండ్ ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. తమ బిజినెస్ తో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా వారి బాటలోనే వెళ్తున్నారని తెలుస్తోంది. ఆ విషయాన్నే అనౌన్స్ చేయనున్నారని సమాచారం. మరి చూడాలి రష్మిక ఏ బిజినెస్ స్టార్ చేస్తారో..

# సినిమాల మధ్య పోటీ.. అంతా వాళ్ల చేతుల్లోనే ఉంటుంది



సినీ ఇండస్ట్రీలో సినిమాల మధ్య పోటీ బాగా ఎక్కువైపోతుంది. ఒకే రోజు ఎక్కువ సినిమాలు, మరీ ముఖ్యంగా రెండు పెద్ద సినిమాలు రిలీజవడం కూడా ఈ మధ్య తరచూ జరుగుతూ వస్తుంది. దీని వల్ల ఆయా సినిమాల ఓపెనింగ్స్, కలెక్షన్లపై ఎక్కువ ఎఫెక్ట్ పడుతుందనే విషయం తెలిసిందే. దాంతో పాటూ రెండు పెద్ద సినిమాలు ఒకేసారి రిలీజైతే ఆడియన్స్ కూడా ఏ సినిమా చూడాలా అనే విషయంలో ఎటూ తేల్చుకోలేక ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయాలన్నీ దర్శకనిర్మాతలకు తెలిసినప్పటికీ మరో దారి లేక వేరే సినిమాలతో పోటీ పడుతున్నారు. ఇప్పుడు అలాంటి పోటీ మరోటి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఎదురవబోతుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన కూలీ సినిమాతో పాటూ అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వార్2 సినిమా కూడా ఆగస్ట్ 14నే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.ఈ రెండు సినిమాలపై ఆడియన్స్ కు భారీ అంచనాలున్నాయి. లోకేష్ దర్శకత్వంలో మొదటిసారి రజినీ చేస్తున్న సినిమా కావడంతో పాటూ ఆ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తుండటంతో కూలీ కోసం మూవీ లవర్స్ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు వార్2 పై కూడా అదే రేంజ్ హైప్ ఉంది. ఎన్టీఆర్ బాలీవుడ్ లో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో పాటూ హృతిక్, ఎన్టీఆర్ లాంటి ఇద్దరు పెద్ద నటులు నటించిన సినిమా అవడంతో వార్2 పై కూడా భారీ అంచనాలున్నాయి.దీంతో ఆగస్ట్ 14న వార్2, కూలీ సినిమా మధ్య పోటీ చాలా గట్టిగా ఉండబోతుందని అర్థమవుతుంది. కాగా ఈ పోటీపై తాజాగా కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించిన శృతి హాసన్ మాట్లాడారు. బాక్సాఫీస్ వద్ద రెండు పెద్ద సినిమాలు పోటీ పడటం కామనే అని, తాను నటించిన సినిమాలు వేరే స్టార్ హీరోల సినిమాలకు పోటీగా చాలా సార్లు రిలీజయ్యాయని శృతి అన్నారు.కొన్ని సినిమాలు అనుకున్న టైమ్ కే రిలీజవాలని, గతంలో తాను నటించిన సలార్ కు పోటీగా డంకీ మూవీ రిలీజైందని, అయితే ఎన్ని సినిమాలు రిలీజైనా దేని ప్రత్యేకత దానికి ఉంటుందని, ఈ పోటీ విషయంలో నటీనటులేమీ చేయలేరని, నిర్మాతలే ఈ విషయంలో ఆలోచించి సినిమాకీ సినిమాకీ మధ్య గ్యాప్ ఉండేలా చూసుకోవాలని శృతి అన్నారు. కూలీ, వార్2 రెండు సినిమాల కోసం ఆడియన్స్ ఎంతో వెయిట్ చేస్తున్నారని, ఆడియన్స్ కు రెండు సినిమాలనూ చూడ్డానికి టైమ్ ఇవ్వాలి కదా అని శృతి అభిప్రాయపడ్డారు. సినిమాల పోటీపై శృతి చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# డేంజర్ లో శ్రీలీల కెరీర్..?

ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్ లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్ గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల.వైరల్ వయ్యారి సాంగ్ తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్ ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్ లు దద్దరిల్లిపోతాయి.



కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు.గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్ ని రిస్క్ లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్ లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్ కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెలక్షన్ లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు.కేవలం రెమ్యునరేషన్ ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది. జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్ లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.

# గరివిడి ‘లక్ష్మి’ గ్లింప్స్.. పల్లె పాటల పండుగ మొదలైంది!

పల్లెపాటలకు ప్రాణం పోసిన ఓ ఘనమైన కథతో ‘గరివిడిలక్ష్మి’ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ నిర్మాతలు టి.జి.విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తుండగా, గౌరీనాయుడు జమ్ము దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ప్రముఖ నటి ఆనంది టైటిల్ రోల్‌లో కనిపించనుండటం, ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇక లేటెస్ట్ గా విడుదలైన గ్లింప్స్‌తో సినిమాపై ఆసక్తి పెరుగుతోంది.గ్రామీణ నేపథ్యం, పాటల పట్ల ప్రజల అభిమానాన్ని చూపిస్తూ చిత్ర యూనిట్ సినిమా ప్రచారాన్ని ఆసక్తికరంగా రూపొందిస్తోంది. పల్లెలో జనాల మధ్య మమేకమై, వారి గుండెల్లో నిలిచిపోయేలా పాటలు పాడే గాయని కథే ఈ చిత్రం. ఈ కథ పల్లె సంస్కృతిని ప్రతిబింబించడమే కాకుండా, పాటల ద్వారా ప్రజల మనసులు గెలిచిన ఒక సాధారణ మహిళ గొప్ప ప్రయాణాన్ని చూపించబోతుంది.ఇప్పుడు విడుదలైన గరివిడిలక్ష్మి గ్లింప్స్ హృదయాన్ని తాకేలా ఉంది. లక్ష్మి గాత్రం వినడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే సన్నివేశాలు, ఆమె పాటల విన్న జనాల్లో కలిగే ఆనందం, కుటుంబాలు కలసి ఆమె ప్రదర్శనను చూసే దృశ్యాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. గత 15 ఏళ్లలో లక్ష్మి దాదాపు 10,000 స్టేజ్ షోలతో తన పేరు ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరించిందని చూపించారు.లక్ష్మి పాత్రకు గాయకురాలు మంగ్లీ గాత్రం అద్భుతంగా సరిపోయింది. ఆమె వాయిస్ పాటలతో పాటుగా భావోద్వేగాన్ని అందిస్తూ, ప్రేక్షకుడిని ఆ పాత్రకు కనెక్ట్ అయ్యేలా చేస్తోంది. చరణ్ అర్జున్ సంగీతాన్ని అందిస్తుండగా, పాటల్లో గ్రామీణ మాండలికం, జానపద బాణీలు వినిపించేలా ఉన్నాయి. ఇలాంటి కథలపై ఇప్పటివరకు తక్కువ సినిమాలే వచ్చాయి.ఒక గ్రామీణ గాయని జీవితాన్ని ఆధారంగా చేసుకొని, సంగీతం ద్వారా ఆమె చేసిన ప్రయాణాన్ని చూపించడమంటే ఓ సరికొత్త ప్రయోగమే. ఈ కథలో లక్ష్మి పాత్ర మాదిరిగా నిజజీవితంలో ఎందరో మహిళలు ఉన్నారు. అలాంటి వారికి ఇది ఒక గౌరవం కూడా. ‘గరివిడిలక్ష్మి’ సినిమా ఒక పాటల పండుగలా కనిపిస్తోంది. పల్లె సంస్కృతి, మహిళా సాధికారత, గాయక కళాకారుల జీవితాలను తెరపై ప్రతిబింబించబోయే ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. జనవరిలో సినిమాను రిలీజ్ చేసే అవకాశం ఉందని సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM